
# నిజం చెప్తుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక



సూర్యాపేట | గురువారం | 04-12-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:311 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## హర్మన్‌ప్రీత్ కౌర్‌కు అరుదైన గౌరవం

భారత మహిళా క్రికెట్ జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ ఒక అరుదైన గౌరవాన్ని దక్కించుకున్నారు. రాజస్థాన్‌లోని ప్రఖ్యాత జైపూర్ వాక్స్ మ్యూజియంలో ఆమె మైనపు విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నారు. ఈ ఘనత సాధించిన ప్రపంచంలోనే తొలి మహిళా క్రికెటర్‌గా హర్మన్‌ప్రీత్ చరిత్ర సృష్టించబోతున్నారు. ఇప్పటికే ఆమె విగ్రహం తయారీ పనులు ప్రారంభమయ్యాయి.



## పైలట్ల భద్రతలో కీలక
# ముందడుగు

- ఆర్డీఓ ఎస్కేప్ సిస్టమ్ ప్రయోగం సక్సెస్
- యుద్ధ విమానాల ఎస్కేప్ సిస్టమ్‌ను విజయవంతంగా పరీక్షించిన డీఆర్డీఓ
- చండీగఢ్‌లోని రైల్ ట్రాక్ రాకెట్ స్లైడ్ ఫెసిలిటీలో ఈ ప్రయోగం

న్యూఢిల్లీ,డిసెంబర్3,(నిజం చెప్తుతాం)

భారత రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఓ) మరో కీలక విజయాన్ని సాధించింది. యుద్ధ విమానాల్లో అత్యవసర పరిస్థితుల్లో పైలట్ ప్రాణాలను కాపాడే ఎస్కేప్ సిస్టమ్‌ను విజయవంతంగా పరీక్షించింది. భారత వైమానిక దళ పైలట్ల భద్రతను మరింత పటిష్ఠం చేసే ఈ పరీక్ష, దేశీయ రక్షణ పరిజ్ఞానంలో ఒక మైలురాయిగా నిలిచింది.



## కేంద్ర ప్రభుత్వం సహాయ సహకారాలు
# అందించాలి

**దేశ ఆర్థిక ప్రగతిలో తోడ్పాటును అందించాలన్న సంకల్పంతో తెలంగాణ రైజింగ్ 2047**

**తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌లో పాల్గొనాల్సిందిగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక ఆహ్వానం**

- రాష్ట్రం 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా ఎదగాలని, సమగ్రమైన ప్రణాళికలతో రోడ్ మ్యాప్
- హైదరాబాద్ మెట్రో రైలు రెండో దశ విస్తరణకు అవసరమైన అనుమతులు మంజూరు చేయాలి
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్,డిసెంబర్3,(నిజం చెప్తుతాం)

తెలంగాణ ప్రభుత్వం డిసెంబర్ 8, 9 తేదీల్లో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌లో పాల్గొనాల్సిందిగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా ఆహ్వానించారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో కలిసి ఢిల్లీ పార్లమెంట్ భవన్‌లోని ప్రధానమంత్రి కార్యాలయంలో మోదీని మర్యాదపూర్వకంగా కలిసి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా భారత్ ఫ్యూచర్ సిటీలో నిర్వహించనున్న గ్లోబల్ సమ్మిట్‌కు సంబంధించి ప్రత్యేకంగా రూపొందించిన ఆహ్వాన పత్రికను అందజేశారు.

## పర్వతాల విషయంలో కేంద్రం
# కొత్త మార్పులు

- 100 మీటర్ల కంటే తక్కువ ఎత్తులో ఉన్న కొండల్లో మైనింగ్‌కు అనుకూలంగా కేంద్రం మార్పులు
- ఆరావళి భౌగోళిక స్వరూపాన్ని మార్చేలా తీసుకుంటున్న చర్యలు డెత్ వారెంట్ అని హెచ్చరిక

న్యూఢీల్లీ,డిసెంబర్3,(నిజం చెప్తుతాం)



ఆరావళి పర్వత శ్రేణికి సంబంధించి కేంద్ర పర్యాటక శాఖ నూతన మార్పులు తీసుకువచ్చింది. వంద మీటర్ల కంటే తక్కువ ఎత్తులో ఉన్న కొండల్లో మైనింగ్ కార్యకలాపాలు నిర్వహించుకునేందుకు అనుమతిస్తూ ఆరావళి పర్వతాల విషయంలో సవరణలు చేసింది. దీనిపై ఏఐసీసీ అగ్రనాయకురాలు సోనియా గాంధీ తీవ్రంగా స్పందించారు. ఆరావళి పర్వతాల భౌగోళిక స్వరూపాన్ని మార్చేలా తీసుకుంటున్న చర్యలు డెత్ వారెంట్ లాంటివని ఆమె హెచ్చరించారు. ఈ మేరకు ఓ జాతీయ మీడియా సంస్థకు రాసిన కథనంలో ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. వాటిలోని కొన్ని అంశాలను కాంగ్రెస్ సామాజిక మాధ్యమాల ద్వారా పంచుకుంది. గుజరాత్, రాజస్థాన్, హర్యానా రాష్ట్రాల్లో విస్తరించి ఉన్న ఈ పర్వతాలకు దేశ చరిత్ర, భౌగోళిక స్వరూపంలో కీలక స్థానం ఉందని ఆమె అన్నారు. అక్రమ మైనింగ్ కారణంగా ఇప్పటికే వాటి సహజ సంపద తరిగిపోతుండగా, నరేంద్ర మోదీ ప్రభుత్వం వాటికి డెత్ వారెంట్ ఇచ్చిందని అన్నారు. 100 మీటర్ల కంటే తక్కువ ఎత్తులో ఉన్న కొండల్లో మైనింగ్‌కు అనుమతించడం మైనింగ్ మాఫియాకు బహిరంగ ఆహ్వానం పలుకడమేనని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. పర్యావరణం పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యానికి ఇది నిదర్శనమని అన్నారు. ఇది వన్యప్రాణుల సంరక్షణ చట్టాన్ని ఉల్లంఘించడమేనని పేర్కొన్నారు.

DIRECTORATE OF ENFORCEMENT

## హైదరాబాదులో
# భారీ స్కాం

- నిందితుడి విమానాన్ని వేలం వేయనున్న ఈడీ
- రూ.792 కోట్ల ఫాల్కన్ గ్రూప్ స్కామ్‌లో ఈడీ కీలక చర్యలు
- నిందితుడు అమర్‌దీప్ కుమార్ విమానాన్ని వేలానికి సిద్ధం

హైదరాబాద్,డిసెంబర్3,(నిజం చెప్తుతాం)

భారీ మొత్తంలో ఇన్వెస్టర్లను మోసం చేసిన ఫాల్కన్ గ్రూప్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కీలక చర్యలు చేపట్టింది. సుమారు రూ.792 కోట్ల ఇన్‌వాయిస్ డిస్కౌంటింగ్ స్కామ్‌లో ప్రధాన నిందితుడైన అమర్‌దీప్ కుమార్ కంపెనీకి చెందిన హాకర్ 800ఏ ప్రైవేట్ విమానాన్ని వేలం వేస్తున్నట్లు మంగళవారం ప్రకటించింది

## దేశవ్యాప్తంగా ఎయిర్ పోర్టుల్లో
# చెక్‌ఇన్ సమస్య

- ఎయిర్ పోర్టుల్లోని కంప్యూటర్లలో మొరాయించిన మైక్రోసాఫ్ట్ విండోస్
- విమానాలు ఆలస్యం కావడంతో ప్రయాణికుల అవస్థలు
- శంషాబాద్ ఎయిర్ పోర్టులో పలు విమానాల రాకపోకలు ఆలస్యం

న్యూఢీల్లీ,డిసెంబర్3,(నిజం చెప్తుతాం)



మైక్రోసాఫ్ట్ విండోస్ లో ఏర్పడిన సమస్య వల్ల దేశవ్యాప్తంగా విమానాల రాకపోకల్లో తీవ్ర ఆలస్యం చోటుచేసుకుంటోంది. ప్రయాణికుల చెక్ ఇన్ వ్యవస్థ మొరాయించడంతో విమానాలు ఆలస్యమవుతున్నాయని అధికారులు తెలిపారు. దీంతో దేశంలోని పలు విమానాశ్రయాల్లో ప్రయాణికులు పడిగాపులు పడుతున్నారు. శంషాబాద్ విమానాశ్రయంలో పలు విమానాల రాకపోకలు ఆలస్యమవుతున్నాయి. దీంతో శబరిమల వెళ్లాల్సిన అయ్యప్ప భక్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.



## హైదరాబాద్ పాతబస్తీలో
# కలకలం

- ఘటనా స్థలంలో మూడు సిరంజీల లభ్యం
- డ్రగ్స్ ఓవర్ డోస్ కారణంగానే మరణించారని అనుమానాలు
- మృతదేహాలను పోస్ట్ మార్టం కోసం తరలించి పోలీసుల దర్యాప్తు

హైదరాబాద్ లోని పాతబస్తీలో కలకలం చోటుచేసుకుంది. బుధవారం ఉదయం చాంద్రాయణగుట్టలోని ఫ్లైఓవర్ కింద నిలిపి ఉంచిన ఆటోలో ఇద్దరు యువకులు విగతజీవులుగా కనిపించడంతో, స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు.

## డిప్యూటీ సీఎం పదవికి
# పవన్ అనర్హుడు

### కేబినెట్ నుంచి తొలగించాలి



- రాజకీయాలు వదిలి సనాతన ధర్మం చూసుకోవాలని హితవు
- దిష్టి వంటి మాటలు మాట్లాడేవారికి రాజకీయాల్లో స్థానం లేదని వ్యాఖ్య
- పవన్ వ్యాఖ్యలు రెండు రాష్ట్రాల మధ్య చిచ్చు పెట్టేలా ఉన్నాయన్న నారాయణ

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆ పదవికి అనర్హుడని, ఆయన్ను తక్షణమే మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని సీపీఐ జాతీయ కంట్రోల్ కమిషన్ చైర్మన్ డాక్టర్ కె.నారాయణ డిమాండ్ చేశారు. ఇటీవల కోనసీమ జిల్లా పర్యటనలో పవన్ చేసిన వ్యాఖ్యలు రెండు తెలుగు రాష్ట్రాల మధ్య చిచ్చు పెట్టేలా, ప్రజల ఐక్యతకు భంగం కలిగించేలా ఉన్నాయని ఆయన తీవ్రంగా విమర్శించారు.



## ప్రభుత్వ శాఖలకు ఆర్టీజీఎస్ కామన్
# డేటా సెంటర్

- ఈ నెలాఖరు నుంచి డేటా లేక్ ద్వారా సమాచార విశ్లేషణ
- డిసెంబర్ చివరికల్లా వాట్సప్‌లో 794 ప్రభుత్వ సేవలు
- పన్నుల వసూళ్లకు డేటా అనలిటిక్స్ వినియోగం

అమరావతి,డిసెంబర్3,(నిజం చెప్తుతాం)

రాష్ట్రంలోని ప్రభుత్వ శాఖలన్నిటికీ రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ (ఆర్టీజీఎస్) కామన్ డేటా సెంటర్‌గా వ్యవహరిస్తుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఈ నెలాఖరు నుంచే ప్రభుత్వ శాఖల సమాచారాన్ని క్రోడీకరించి 'డేటా లేక్' ద్వారా విశ్లేషించనున్నట్లు వెల్లడించారు.

# ఎన్‌కౌంటర్‌లో ఐదుగురు మావోయిస్టులు మృతి

- బీజాపూర్ జిల్లాలో భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు
- ఘటనాస్థలంలో భారీగా ఆయుధాలు, పేలుడు పదార్థాలు స్వాధీనం
- కొనసాగుతున్న భద్రతా దళాల కూంబింగ్



డిసెంబర్3,(నిజం చెప్తుతాం)

ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లాలో బుధవారం భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. ఎదురుకాల్పుల్లో ఐదుగురు మావోయిస్టులు మృతి చెందారు. ఘటనాస్థలంలో భారీగా ఆయుధాలు, పేలుడు పదార్థాలు స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు పేర్కొన్నారు. భద్రతా దళాల కూంబింగ్ కొనసాగుతున్నట్లు అధికారులు తెలిపారు. రెండు వైపుల నుండి కాల్పులు నిరంతరం కొనసాగుతున్నాయి. దీని కారణంగా మరణించిన మావోయిస్టుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. మావోయిస్టులకు వ్యతిరేకంగా భద్రతా దళాలు నిరంతరం చేస్తున్న చర్యలో భాగంగా ఈ ఎన్‌కౌంటర్ జరిగిందిఇటీవలి కాలంలో, జిల్లాలో చాలా మంది మావోయిస్టులు లొంగిపోయారు. భద్రతా దళాలు ఆ ప్రాంతాన్ని చుట్టుముట్టి ఆపరేషన్ కొనసాగించాయి. చుట్టుపక్కల గ్రామస్తులు సురక్షిత ప్రదేశాలలో ఉండాలని అధికారులు సూచించారు.

## డాలర్‌తో పోలిస్తే భారీగా
# పతనమైన రూపాయి

- చరిత్రలో మొదటిసారి 90 మార్క్‌ను దాటిన మారకం విలువ
- ట్రేడింగ్‌లో 90.14 వద్ద సరికొత్త జీవనకాల కనిష్ఠం

న్యూఢీల్లీ,డిసెంబర్3,(నిజం చెప్తుతాం)



అంతర్జాతీయ మార్కెట్‌లో అమెరికా డాలర్‌తో పోలిస్తే భారత రూపాయి మారకం విలువ చారిత్రాత్మక కనిష్ఠ స్థాయికి పడిపోయింది. బుధవారం నాటి ఫారెక్స్ ట్రేడింగ్‌లో రూపాయి విలువ తొలిసారిగా 90 మార్క్‌ను దాటి సరికొత్త ఆల్‌టైమ్ కనిష్ఠాన్ని నమోదు చేసింది. ఇది దేశీయ కరెన్సీ చరిత్రలో ఒక కీలక పరిణామంగా నిలిచింది. మంగళవారం ట్రేడింగ్ ముగిసే సమయానికి 89.96 వద్ద స్థిరపడిన రూపాయి, బుధవారం ఉదయం సెషన్ ప్రారంభమైనప్పటి నుంచే బలహీనంగా కదలాడింది.

# గోవిందరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుని జన్మదిన వేడుక ముఖ్యఅతిథిగా సీతక్క



గోవిందరావుపేట ప్రతినిధి డిసెంబర్ 3 (నిజం చెప్తుతాం)గోవిందరావుపేట మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేపించి శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి సీతక్క సీతక్క వెంట కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ జవినియసి జిల్లా అధ్యక్షుడు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, ములుగు జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు మద్దాలి నాగమణి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రసపుత్ సీతారాం నాయక్ మండల సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# తండ్రి లేని నిరుపేద విద్యార్థులకు చేయూత






**- భారత్ వికాస్ పరిషత్ చారిటబుల్ ట్రస్ట్**

మహబూబాబాద్, 03,డిసెంబర్, టౌన్ రిపోర్టర్ (నిజం న్యూస్)బుధవారం భారత్ వికాస్ పరిషత్ మానుకోట శాఖ మరియు భారత్ వికాస్ పరిషత్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా తండ్రి లేని నిరుపేద విద్యార్థి, విద్యార్థులకు ఉపకార వేతనాలు స్థానిక బ్రహ్మకుమారిస్ హాలు నందు పంపిణీ చేయడం జరిగినది ఈ కార్యక్రమం మానుకోట శాఖ అధ్యక్షులు వొబిలిశెట్టి రామకృష్ణ అధ్యక్షతన జరిగినది. ఇట్టి కార్యక్రమానికి భారత్ వికాస్ పరిషత్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ గౌరవనీయులు శ్రీ శివరామకృష్ణ ముఖ్య అతిథిగా విచ్చేసి, వారి మాటలలో ఈ యొక్క ట్రస్ట్ అశ్వని సుబ్బారావు ,గత 40 సంవత్సరాల నుండి ఈ యొక్క కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినారు.ఈ సంవత్సరం తెలంగాణ రాష్ట్రంలో 600 మంది విద్యార్థినులకు ఈ ఉపకార వేతనాలు అందించినారు. ఇట్టి రూపాయలను విద్యార్థి, విద్యార్థినులు తమ విద్యకు అవసరాల నిమిత్తము మాత్రమే ఖర్చు చేసుకొని మిగతాది, బ్యాంకులో వేసుకొని తదుపరి పై చదువులకు ఉపయోగించుకోవాలని కోరినారు. ఇట్టి కార్యక్రమంలో సౌత్ రీజనల్ కన్వీనర్ సంస్కార్ ఎన్ ప్రభాకర్ రెడ్డి ,ఈ యొక్క ప్రోగ్రాం కన్వీనర్ భూపాల్ రెడ్డి , మానుకోట శాఖ వైస్ ప్రెసిడెంట్ ఆవుల శ్రీనివాస్, కార్యదర్శి జయ ప్రకాష్ లోయ, సంయుక్త కార్యదర్శి వంకాయలపాటి లెనిన్, కోశాధికారి రేఖిగుంట్ల గణేష్, సీనియర్ మెంబర్స్ విశ్వనాథం, పూనం మాల్పాని, డాక్టర్ నాగరాజు, సునీత, నాగరాణి, మార్గం శ్రీనివాసు, బ్రహ్మకుమారీస్ దేవి సిస్టర్ గారు, మరియు వివిధ స్కూలు కరస్పాండెంట్ లు విద్యార్థినులు వారి యొక్క తల్లులు, తాతలు అమ్మమ్మలు పాల్గొన్నారు

# డిజిటల్ ప్రపంచంలో ప్రతి విద్యార్థి సైబర్ సారధి కావాలి..ఎస్ఐ రమేష్,అనూష





రామగుండం డిసెంబర్ 3, (నిజం న్యూస్)తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో "ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్" పేరుతో 6 వారాల రాష్ట్రవ్యాప్త సైబర్ భద్రత ప్రచార కార్యక్రమం లో భాగంగా మొదటి వారం లోని సైబర్ సారధి థీమ్ లోని 1. 1930 హెల్ప్‌లైన్,2. గోల్డెన్ అవర్ రిపోర్టింగ్, 3.తక్షణమే ఫిర్యాదు చేస్తే(ఓ.ఓ. హెచ్) (ప్రొసీడింగ్స్ ఆన్ హోల్డ్) అమలు అవుతుంది,4. ప్రతిరోజూ ఎన్ని కాల్స్ అందుతున్నాయ్.5. ప్రతిరోజూ ఎంత మొత్తంలో డబ్బు నష్టం జరుగుతోంది.6.ఏఐ చాట్‌బాట్/ఏఐ ఏజెంట్‌ను ఉపయోగించడం ద్వారా రిపోర్టింగ్ సమయాన్ని ఎంత తగ్గించగలం అనే అంశాల పై విద్యార్థుల్లో సైబర్ అవగాహన పెంపునకు ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు గోదావరిఖని 1 టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి ఆధ్వర్యంలో ఎస్ ఐ రమేష్ కృష్ణ వేణి వికాస్ జూనియర్ కళాశాల,ఎస్ ఐ అనూష బాలికల ప్రభుత్వ జూనియర్ కళాశాల శారదా నగర్, ఇండో అమెరికన్ స్కూల్ లలో పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు సైబర్ నేరాలు,భద్రతా చట్టాలు,డిజిటల్ హైజీన్‌పై అవగాహన కల్పించేందుకు'సైబర్ సారధి' పేరుతో సైబర్ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా...ఎస్ఐ రమేష్, అనూష, విద్యార్థులతో మాట్లాడుతూ...సైబర్ నేరాల నివారణకు ఉపయోగపడే తాజా సాంకేతిక పద్ధతులు, ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్) వినియోగం గురించి, ఆన్‌లైన్ ఫ్రాడ్స్, ఫైనాన్షియల్ స్కామ్‌లు,ఫోన్/యాప్ ద్వారా మోసాలు జరిగినప్పుడు వెంటనే 1930 నంబర్‌కు కాల్ చేయాలని,ఇది దేశవ్యాప్తంగా పనిచేసే అత్యవసర హెల్ప్‌లైన్ అని విద్యార్థులకు తెలియజేశారు. ఏదైనా సందర్భంలో సైబర్ నేరాళ్ళ చేతిలో బాధితులు మోసపోయినప్పుడు గోల్డెన్ అవర్‌లో ఇచ్చే కంప్లైంట్ వల్ల డబ్బులు ట్రాక్ చేసి నిలిపివేయడం చాలా వేగంగా సాధ్యమవుతుందని గోల్డెన్ అవర్ రిపోర్టింగ్' ప్రాముఖ్యత గురించి సైబర్ మోసాలు జరిగిన వెంటనే మొదటి 1 గంట సమయం అత్యంత కీలకం అని తక్షణం కంప్లైంట్ ఇవ్వడం వల్ల లాస్ రికవరీ అవడానికి అవకాశం ఎక్కువ అని అవగాహన కల్పించారు.సైబర్ నేరం జరిగిన వెంటనే 1930 కాల్ చేయడమే కాకుండా సైబర్ క్రైమ్. జి ఓ వి.ఇన్ లో.. ఫిర్యాదు చేయాలని సూచించారు. అదేవిధంగా ఏఐ %c% చాట్‌బాట్ ద్వారా.. సైబర్ భద్రత గురించి వివరిస్తూ ప్రస్తుత తరానికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, చాట్‌బాట్స్ ఎలా సహాయపడతాయో ప్రత్యేకంగా వివరించారు.సోషల్ మీడియా సేఫ్టీ, డేటా ప్రైవసీ,పాస్‌వర్డ్ మేనేజ్‌మెంట్‌పై అవగాహనా కల్పించారు.విద్యార్థులకు సైబర్ నేరాళ్ళు నుండి 'సేఫ్టీ గైడ్‌లైన్స్ సూచనలు చేశారు తెలియని లింకులు/ఓటీపీ లు/స్క్రీన్‌షేరింగ్ యాప్స్‌ను ఎప్పుడూ నమ్మవద్దు.సోషల్ మీడియా ప్రైవసీ సెట్టింగ్స్ తప్పనిసరిగా అమలు చేయాలి.బలమైన పాస్‌వర్డు, 2-ఫ్యాక్టర్ ఆథెంటికేషన్ వాడాలిఆన్‌లైన్ గేమింగ్/డిజిటల్ పేమెంట్స్‌లో అప్రమత్తంగా ఉండాలిమోసం జరిగితే ఆలస్యం చేయకుండా 1930లో కంప్లైంట్ చేయాలి.ప్రస్తుత డిజిటల్ ప్రపంచంలో ప్రతి విద్యార్థి సైబర్ సారధి కావాలి. తమతో పాటు కుటుంబం, స్నేహితులకు కూడా సైబర్ భద్రతపై అవగాహన కల్పించాలని"ఎస్ఐ లు తెలిపారు.ఈ కార్యక్రమంలో.. సైబర్ వారియర్ సిబ్బంది,బ్లూ కోల్ట్స్ సిబ్బంది,విద్యార్థిని విద్యార్థులు,స్కూల్, కళాశాల ప్రిన్సిపాల్, టీచర్స్,పాల్గొన్నారు.

# డీఎస్పీ గారి చేతుల మీదుగా శ్రీ నరేంద్ర విద్యార్థులకు నాసా కిట్స్ బహుమతులు





**- విద్యార్థులను అభినందించిన డి.ఎస్.పి కె కృష్ణ కిషోర్ మరియు తొర్రూరు పట్టణ సిఐటి గణేష్ మరియు పాఠశాల యాజమాన్యం**

తొర్రూర్ టౌన్ డిసెంబర్ 5(నిజం చెప్తుతాం) తొర్రూర్ పట్టణ కేంద్రంలోని స్థానిక బీరప్ప నగర్ లో గల శ్రీ నరేంద పాఠశాల విద్యార్థులకు డీఎస్పీ కే కృష్ణకిషోర్ మరియు తొర్రూర్ పట్టణ సిఐ టి.గణేష్ గారి చేతులమీదుగా నాసా కిట్స్ బహుమతులను అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా పిల్లలను ఉద్దేశించి మాట్లాడుతూ నాసా ప్రాజెక్ట్ లో విద్యార్థులు విజయం సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థి స్థాయి నుంచే అంతరిక్షంపై అవగాహన కల్పించే విధంగా ఉన్న కార్యక్రమాన్ని అభినందించవలసిందిగా పేర్కొన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ పాలడుగుల రవీందర్ మాట్లాడుతూ ప్రపంచంలో టెక్నాలజీ ఎలా వేగంగా అభివృద్ధి చెందుతుందో, విద్యార్థులు దానిని ఎలా అనుసరించి అభివృద్ధి చెందాలో గమనించవలసిన అంశాలను వివరించారు. భూమి నివాసయోగ్యం కానీ సమయంలో అంతరిక్షం అనేది ప్రత్యామ్నాయంగా ఉంటుందని, ఆమోదయోగ్యమైన వాతావరణము, పరిసరాలు గురించిన అవగాహన కలిగి ఉన్నందుకు విద్యార్థులను అభినందించారు. అనంతరం నాసా వారిచే తయారు కాబడిన టీ షర్టు, పెన్ను, నోట్ బుక్ విద్యార్థులకు అందజేసి వారిని ఉత్సాహపరిచారు.ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ మల్లెంపాటి శ్రీవిద్య, డీజీఎం చేతన్, ఏజీఎం పద్మాకర్, జెడిపిసి శివ కోటేశ్వరరావు, అకాడమిక్ డీన్ యాకన్న, సి ఇంచార్జ్ శ్రీనివాస్, ప్రైమరీ కోఆర్డినేటర్ అశ్విని, ప్రైమరీ ఇంచార్జ్ పుష్ప, ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ శ్వేతారెడ్డి, నాసా ఇన్చార్జులు రాము మరియు సురేష్, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు

# 108 ఈఎంటీ, పైలట్ల శిక్షణా కార్యక్రమం విజయవంతంగా ముగింపు





**- ప్రోగ్రామ్ మేనేజర్ పాటి శివకుమార్**

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి డిసెంబర్ 3(నిజం న్యూస్)రాష్ట్ర అత్యవసర వైద్య సేవల బలోపేతానికి భాగంగా ఖమ్మంలో నిర్వహించిన 108 అంబులెన్స్ ఈఎంటీలు మరియు పైలట్ల శిక్షణా తరగతులు విజయవంతంగా ముగిశాయి. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు వేగవంతమైన, నాణ్యమైన చికిత్స అందించేందుకు అవసరమైన సాంకేతిక మరియు వైద్య నైపుణ్యాలను పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం.దిగ్గజమైన ఈ శిక్షణా కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలకు అత్యవసర సమయంలో ఎలాంటి చర్యలు తీసుకోవాలి, డెలివరీ సమయంలో ఎదురుకావచ్చిన క్లిష్ట పరిస్థితులను ఎలా ఎదుర్కోవాలి, ప్రసవ సమయంలో భద్రతా ప్రమాణాలు ఎలా పాటించాలి, ప్రాథమిక చికిత్స నుండి పూర్తి అసిస్ట్ వరకు ఏ విధంగా వ్యవహరించాలి వంటి అంశాలపై విపులంగా బోధించారు. ప్రత్యేకంగా రూపొందించిన మానికిన్లపై ప్రాక్టికల్స్ నిర్వహిస్తూ ప్రసవ విధానాలను ప్రత్యక్షంగా చూపించారు. ఈ కార్యక్రమంలో ఈఎం ఈలు బత్తిని మహేష్, దుర్గప్రసాద్, సతీష్, మనోహర్ అలాగే వివిధ జిల్లాల నుంచి వచ్చిన అనేక మంది ఈఎంటీలు మరియు పైలట్లు పాల్గొని శిక్షణ పొందారు. పాల్గొన్న వారు ఈ శిక్షణ తమ సేవా నైపుణ్యాలను మరింతగా పెంచిందని అభిప్రాయపడ్డారు.సమాజానికి అత్యవసర సమయంలో అత్యుత్తమ వైద్య సహాయం చేరేలా 108 సిబ్బంది చేస్తున్న సేవలను ఈ కార్యక్రమం మరొక మెట్టు ముందుకు తీసుకెళ్లిందని నిర్వాహకులు పేర్కొన్నారు.

# దివ్యాంగులు ఈ సమాజానికి స్ఫూర్తి ప్రదాతలు



**- అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో**

మహబూబాబాద్, డిసెంబర్.03, టౌన్ రిపోర్టర్ (నిజం న్యూస్)దివ్యాంగులు ఈ సమాజానికి స్ఫూర్తి ప్రదాతలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో అన్నారు బుధవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రం లోని గిరిజన భవన్ లో జిల్లా సంక్షేమ అధికారి సభిత అధ్యక్షతన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలను నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో మాట్లాడుతూ దివ్యాంగుల హక్కులు, అవకాశాలు, సామాజిక బాధ్యతల పై ముఖ్య సందేశాన్ని అందించారు దివ్యాంగుల జీవన విధానాన్ని మెరుగుపరిచే దిశగా మరిన్ని సంక్షేమ చర్యలను తీసుకెళ్లేందుకు అధికారి వర్గం కట్టుబడి ఉన్నట్లు తెలిపారు దివ్యాంగులు ఈ సమాజానికి స్ఫూర్తి ప్రదాతలని, ప్రపంచ వేదికపై మన దేశ కీర్తిని చాటిన ఘనత దివ్యాంగులది అన్నారు. వారితో ఆత్మీయంగా మెలగాల్సిన బాధ్యత సమాజంలో ప్రతీ ఒక్కరికీ ఉందని సూచించారు తదనంతరం జిల్లాకేంద్రం లో నిర్వహించిన క్రీడా పోటీల్లో జిల్లాలోని పలు ప్రాంతాల నుండి విచ్చేసి పాల్గొని విజేతలుగా నిలిచిన దివ్యాంగ క్రీడాకారులకు బహుమతులు మరియు ప్రశంసా పత్రాలను అందజేశారు ఈ కార్యక్రమంలో సీడీపీఓ లు, సూపర్వైజర్లు, దివ్యాంగుల అసోసియేషన్స్, సంఘాల నాయకులు, సభ్యులు, పెద్దఎత్తున దివ్యాంగులు, మరియు సిబ్బంది బి. రాజు, ఎం. హరీష్, భిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.




# దివ్యాంగులు ఎన్ని అడ్డంకులు ఉన్నా ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

జయశంకర్ భూపాలపల్లి (నిజం చెప్తుతాం) డిసెంబర్ 03: అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం ఐడిఓసి కార్యాలయంలో మహిళా, శిశు, వయోవృద్ధుల దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అడిషనల్ సివిల్, న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ అఖిల, ఎస్పీ సంకీర్త్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ దివ్యాంగుల అభివృద్ధి కోసం ప్రభుత్వం అన్ని రకాల సహకారాలు అందిస్తోందని తెలిపారు. సదరం సర్టిఫికెట్లు జారీతో పాటు 'భవిత' కేంద్రాల ద్వారా విద్యా నైపుణ్యాభివృద్ధికి. కృషి చేస్తున్నామని అన్నారు. ఇటీవల డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించిన క్రీడా పోటీల్లో దివ్యాంగులు అద్భుత ప్రతిభ కనబరిచారని ప్రశంసిస్తూ, శాఖల ద్వారా అందుతున్న పథకాలను సద్వినియోగం చేసుకొని మరింత అభివృద్ధి సాధించాలని సూచించారు. మీ అభివృద్ధి అంటే సమాజ అభివృద్ధి అని, జిల్లా యంత్రాంగం ఎల్లప్పుడూ మీకు అండగా ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు. తదుపరి న్యాయ సహకార సంస్థ ఛైర్మన్ అఖిల మాట్లాడుతూ వైకల్యం ఉన్న అనేక మంది దివ్యాంగులు చిత్రకళ, ఇతర రంగాల్లో ప్రతిభ కనబరిచి ఆదర్శంగా నిలుస్తున్నారు. దివ్యాంగుల హక్కులకు సంబంధించి కోర్టుకు వచ్చే దివ్యాంగులకు న్యాయవాదిని ఏర్పాటు చేసి పూర్తి న్యాయ సహాయాన్ని అందిస్తామని తెలిపారు. నేను చేయలేను అనే భావనను వదిలి, పాజిటివ్ ఆలోచనతో ముందుకు సాగాలని సూచించారు. జిల్లా ఎస్పీ సంకీర్త్ మాట్లాడుతూ దివ్యాంగులు డిజేబుల్ కాదని డిపెండబుల్ అన్నారు. దివ్యాంగులకు ప్రతిబంధకాలు విజయానికి అడ్డంకులు కావని, టాలెంట్ విషయంలో దివ్యాంగులు ఇతరులకంటే ఏమాత్రం తీసిపోరని తెలిపారు. లోపాలను గుర్తుచేసుకుంటూ ఆగకుండ, అవకాశాలను వినియోగించుకుంటూ ముందుకు సాగాలన్నారు. దివ్యాంగులలో అసాధ్యాన్ని సాధించే శక్తి ఉందని, పోలీస్ శాఖ ఎల్లప్పుడూ మీకు అండగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, మహిళా సంక్షేమ అధికారి మల్లేశ్వరి, డీఈఓ రాజేందర్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్, డీఆర్డిఓ బాలకృష్ణ, మెప్మా పిడి రాజేశ్వరి, హెచ్‌ఎమ్ఆర్టీ సంస్థ అధ్యక్షురాలు కే. రజిత, ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ అధ్యక్షులు అయిలి మారుతి, పారా ఒలంపిక్స్ జిల్లా అధ్యక్షులు కుమార్ స్వామి, తదితరులు పాల్గొన్నారు.



# ఉదండాపూర్‌లో బిఆర్ఎస్ పార్టీ ఖాళీ - 150 మందితో కాంగ్రెస్‌లో చేరికబిఆర్ఎస్ మాజీ సర్పంచ్ వెంకటయ్య, సీనియర్ నాయకుడు .ఐలప్పతో పాటు కాంగ్రెస్‌లో చేరిన 150 మంది

**- ప్రజా విశ్వాసమే కాంగ్రెస్ బలం ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి వ్యాఖ్య**



జడ్చర్ల డిసెంబర్ 3 (నిజం చెపుతాం) ఉదండాపూర్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీకి భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఎమ్మెల్యే శ్రీ జనంపల్లి అనిరుధ్ రెడ్డి సమక్షంలో ఉదండాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ మాజీ సర్పంచ్ వెంకటయ్య గారు, సీనియర్ నాయకుడు . ఐలప్పతో పాటు సుమారు 150 మంది బిఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు.కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి నూతన సభ్యులను ఎమ్మెల్యే ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి, ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని, ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి దిశగా వేగంగా ముందుకెళ్తోందని తెలిపారు.

# ఘనంగా అయ్యప్ప స్వామి పడిపూజ మహోత్సవం







జడ్చర్ల డిసెంబర్ 3 (నిజం చెపుతాం) మండల కేంద్రం చంద్ర గార్డెన్స్ లో అయ్యప్ప మహాపడిపూజ కార్యక్రమాన్ని గిరీష్,నాయర్ గురుస్వామి ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా జరిగింది.జడ్చర్ల పట్టణానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ధ్రువ బాధిమి తూడి అనిల్ కువార్ రెడ్డి నిర్వహించిన పడిపూజకు అయ్యప్ప స్వాములు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అయ్యప్ప స్వామికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. స్వామిని స్మరిస్తూ భజన కీర్తనలతో పాటలు పాడారు. 18 పడిమెట్లకు పూజలు చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలను భక్తులు స్వీకరించారు. కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, భక్తులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.మండల కేంద్రంలో బుధవారం అయ్యప్పస్వామి మహాపడి పూజ ఘనంగా నిర్వహించారు. మండలంలోని గిరీష్ నాయక్ గురుస్వామి ఆధ్వర్యంలో ధ్రువ బదిమి నిర్వహించిన అయ్యప్పస్వామి మహాపడి పూజ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా కాంగ్రెస్ నాయకుడు శివకుమార్ బాదిమి, రవి శంకర్ బాధిమి దాచ రాఘవేంద్ర గురుస్వామి రంగనాయకుల గుట్ట దేవాలయ కమిటీ అధ్యక్షులు రామ్ రెడ్డి కాంగ్రెస్ నాయకుడు పెద్ద బాలకృష్ణ , వివిధ మండలాల అయ్యప్పస్వాములు, భక్తులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికునికి ఘననివాళులు



జడ్చర్ల డిసెంబర్ 3 (నిజం చెపుతాం) మంగళవారం పారిశుద్ధ్య కార్మికుడు ( కామాటి) శ్రీ కొమ్ము అర్జున్ అకాల మరణం చెందడంతో ఈరోజు ఉదయం వారి కుటుంబాన్ని పరామర్శించి దహన సంస్కారాల నిమిత్తం 10,000/- రూపాయల ఆర్థిక సహాయం చేసి, పూలమాలతో నివాళులు అర్పించిన ఛైర్పర్సన్ కోనేటి పుష్పలత నర్సింహులు , కౌన్సిలర్ కుమ్మరి రాజు , జ్యోతి , శానిటరీ ఇన్స్పెక్టర్ నరేష్. ఇట్టి సందర్భంగా వారి కుటుంబానికి ఔట్ సోర్సింగ్ ప్రాతిపదికన ఉద్యోగం కల్పిస్తామని చైర్ పర్సన్ మరియు కౌన్సిలర్లు హామీ ఇవ్వడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో శానిటరీ జవాన్లు, ఇతర సిబ్బంది పాల్గొనడం జరిగినది.

# ఫేక్ ట్రేడ్ లైసెన్స్ కాల్స్ వస్తున్నాయి...

**వ్యాపారు జాగ్రత్తగా ఉండండి మున్సిపల్ కమిషనర్ లక్ష్మారెడ్డి**



జడ్చర్ల డిసెంబర్ 3, (నిజం చెపుతాం)పట్టణంలోని వ్యాపారులను లక్ష్యంగా చేసుకుని ఫేక్ ట్రేడ్ లైసెన్స్ కాల్స్ వస్తున్నాయని జడ్చర్ల పురపాలక సంఘం అప్రమత్తం చేసింది. శానిటేషన్ విభాగం పేరుతో 8332067220, 8977316221 స్కాన్ చేసి, క్యూఆర్ కోడ్ పంపించి స్కాన్ చేయాలని ఒత్తిడి చేస్తూ మోసగాళ్లు డబ్బులు వసూలు చేయడానికి ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. ఈ కాల్స్కు స్పందిస్తే వెళాసపోయే అవకాశం ఎక్కువగా ఉంటుందని కమిషనర్ హెచ్చరించారు. ఫోన్ ద్వారా లైసెన్స్ ఫీజులు వసూలు చేసే వ్యవస్థ పురపాలక సంఘంలో లేదని స్పష్టం చేశారు. కమిషనర్ పేరు చెప్పి వాసులు చేస్తున్నారని, అలావి ఎవి కూడా వ్యాపారులు నమ్మవద్దని సూచించారు.

వ్యాపార లైసెన్స్ కోసం దరఖాస్తు చేయాలనుకునే వారు నేరుగా సిడిఎంఏ తెలంగాణ అధికారిక వెబ్సైట్ ద్వారా, లేదా జడ్చర్ల పురపాలక కార్యాలయంలోని శానిటేషన్ విభాగాన్ని సంప్రదించాలని సూచించారు. సందేహాలు / సమాచారం కోసం:

శానిటరీ ఇన్స్పెక్టర్: 62811 3925

వార్డు ఆఫీసర్: 90108 94108

ప్రజలు మోసపోకుండా జాగ్రత్త వహించాలని కమిషనర్ సూచించారు.

# శ్రీకాంత్ చారికి నివాళులర్పించిన లక్ష్మారెడ్డి



జడ్చర్ల డిసెంబరు 3, (నిజం చెపుతాం) శ్రీకాంతా చారి వర్ధంతి సందర్భంగా పట్టణంలోని తెలంగాణ చౌరస్తాలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించిన మాజీ మంత్రి లక్ష్మారెడ్డి తుదిదశ తెలంగాణ ఉద్యమ విద్యార్థి అమరవీ రుడు శ్రీకాంతా చారి వర్ధంతి సందర్భంగా పట్టణం తెలంగాణ చౌరస్తాలో శ్రీకాంతాచారి చిత్రపటానికి నివాళులర్పించిన మాజీ మంత్రి లక్ష్మారెడ్డి ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ జెడ్పి వైస్ చైర్మన్ కోడుగల్ యాదయ్య మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పిట్టల మురళి బిఆర్ఎస్ నాయకులు శ్రీకాంత్ సుప్ప ప్రకాష్ నర్సింలు తదితరులు పాల్గొన్నారు

# పాశం సంజయ్‌బాబు ముదిరాజ్‌కు ఘన సన్మానం

**- డి.నాగారం పెద్దమ్మతల్లి దేవస్థాన కార్యవర్గం**



చౌటుప్పల్,డిసెంబర్03(నిజం చెపుతాం):యాదాద్రి భువనగిరి జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులుగా ఎన్నికైన పాశం సంజయ్ బాబు ముదిరాజ్ ను దేవలమ్మ నాగారం గ్రామానికి చెందిన పెద్దమ్మతల్లి దేవాలయ చైర్మన్ జినమోని రామకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో దేవస్థాన కార్యదర్శి గట్టు లింగస్వామి,కానుగు రవి,గట్టు వీరేష్,చింతల పరమేష్,జినమోని గణేష్,గట్టు కిరణ్,శివకుమార్,ఎల్లయ్య,శంకర్,తదితరులు పాల్గొని నూతన చైర్మన్ ను సత్కరించి,శుభాకాంక్షలు తెలియజేశారు.

# డిసెంబర్ నెలలో..తీర్థయాత్రలకు బస్సు సౌకర్యం

**- గోదావరిఖని డిపో ఎ ం న జ ంగ నాగభూషణం**



రామగుండం డిసెంబర్ 3, (నిజం న్యూస్)గోదావరిఖని,పెద్దపల్లి పట్టణ ప్రజలకు,ముఖ్య గమనిక.గోదావరిఖని నుంచి డిసెంబర్ నెలలో.. టూర్ ప్యాకేజీ సూపర్ లగ్జరీ బస్సులు ఏర్పాటు చేయబడినది.వాటిలో మొదటిది డిసెంబరు 6.వ,తారీఖున,కర్ణాటక యాత్ర లో దర్శించే ప్రదేశాలు...హంపి.గోకర్ణ.మురుడేశ్వర.ఉడిపి.శృంగేరి.ధర్మస్థల.కుక్కే సుబ్రమణ్య.మంత్రాలయం.ఈ యాత్రలకు చార్జీ పెద్దలకు 6,600 పిల్లలకు 5,000 రూపాయలుగా నిర్ణయించడం జరిగింది.ఇక డిసెంబర్ 15 వ తారీఖున, అరుణాచలం-రామేశ్వరం యాత్ర ఉన్నది.ఈ యాత్రలో..దర్శించేపదేశాలు.కాణిపాకం.అరుణాచలం.శ్రీరంగ %శీ%.పలని,పాతాళంభో.మధురై.రామేశ్వరం.విష్ణుకంచి,శివకం.జోగులాంబ.ఈ యాత్రకు చార్జీ పెద్దలకు 8,000 పిల్లలకు 6,000 రూపాయలుగా.. నిర్ణయించడం జరిగింది. ప్రజలు ఈ సౌకర్యాన్ని ఉపయోగించుకోగలరని మనవి.

# మున్సిపాలిటీలో ఉన్న స్థానిక సమస్యలను పరిష్కరించాకపోతే నిరంతర పోరాటాలు తప్పవు...!!

**-జి. నాగయ్య సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు**



మహబూబాబాద్, 03,డిసెంబర్, టౌన్ రిపోర్టర్ (నిజం న్యూస్) మున్సిపాలిటీ పరిధిలోని సమస్యలు తీర్చాలని వినతులు అందజేసిన పట్టించుకునే స్థితిలో మున్సిపల్ అధికారులు లేరని జి.నాగయ్య అన్నారు సిపిఎం పట్టణ కమిటీ సమావేశం సమ్మెట రాజమౌళి అధ్యక్షతన నిర్వహించగ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి.నాగయ్య మాట్లాడుతూ మహబూబాబాద్ పట్టణంలోని మున్సిపల్ పరిధిలో మొత్తం 36,వార్డుల్లో ఉన్న అటువంటి స్థానిక సమస్యల వలయం లో కాలనీలు ఉన్నాయని అన్నారు జిల్లా కేంద్రం అయిన మనుకోటలో అధికార ప్రజాప్రతినిధులు అధికారులు అందురు ఇక్కడే ఉన్న సమస్యలు కనపడకపోవడం విడ్డూరమన్నారు. మున్సిపాలిటీ విస్తరణ లో భాగంగా విలీనం గ్రామాలు పేరుకే మున్సిపాలిటీ పరిధిలో ఉన్నాయని సమస్యలు అంత కొంత మరింత పెరిగాయని అన్నారు. విలీన గ్రామాలలో ఉపాధి హామీ పథకం లేకపోవడం వల్ల ఉపాధికి ఇబ్బంది పడుతున్నారని వెంటనే విలీన గ్రామాలలో యధాతధంగా ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని అన్నారు మున్సిపాలిటీ శివారు కాలనీలలో ప్రజా సమస్యలు మరి అందలా అని చెక్కయని కనీస అవసరాలు అయినా రోడ్డు నీళ్లు కరెంటు ఇంటి నెంబర్లు పారిశుధ్యం వంటి అవసరాలు కూడా ఆమడ దూరంలో ఉన్నాయని అన్నారు అలాగే శివారులలో పేద ప్రజలు గుడిసెలు వేసుకొని నివసిస్తున్నారని వారికి హక్కు పత్రాలు ఇచ్చి పక్కా ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు అలాగే మున్సిపల్ సమస్యలు తగినంత త్వరగా పరిష్కరించకపోతే ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు ఈ సమావేశంలో, సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు,సూర్నప్ సోమయ్య, పట్టణ కార్యదర్శి, బానోత్ సీతారాం నాయక్,రావుల రాజు, కుమ్మరి కుంట్ల నాగన్న, హేమ నాయక్, చీపిరి యాకన్న, బానోత్ వెంకన్న, భాగ్యమ్మ, యమగాని వెంకన్న, ఎండి రజాక్, మహేందర్, గౌని వెంకన్న, శ్రీను, లలయ్య, %ంఎ% తాజ్, ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# మహిళల రక్షణ,భద్రత కోసం మఫ్టీలో షి టీమ్స్ నిఘా

**- సోషల్ మీడియా, మద్యమాల పట్ల జాగ్రత్తగా ఉండాలి**

**- పోలీస్ అంబర్ కిషోర్ ఝూ**



రామగుండం డిసెంబర్ 3, (నిజం న్యూస్)మహిళలు,యువతుల రక్షణ కోసమే షీటీం ఉందని,మహిళల రక్షణ,భద్రత పోలీసు బాధ్యత లో భాగంగా రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో షీ టీమ్స్ స్కూల్,కళాశాలలు, ఆఫీస్ లు ముగిసే సమయానికి స్కూల్స్,కళాశాల,బస్టాండ్ ప్రధాన కూడళ్ళ వద్ద ఎక్కువగా బాలికలు, మహిళలు ప్రయాణాలు చేసే సమయంలో వారిని ఏవైనా ఇబ్బందులు పెడుతున్నారా అని క్షేత్ర స్థాయిలో ప్రజల మధ్య సాధారణ జనాల వలె మఫ్టీ లో ఉంటూ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగింది అని పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ తెలిపారు.మహిళల రక్షణ కోసమే షీటీం పని చేస్తుందని,కమిషనరేట్ పరిధిలో ర్యాగింగ్,ఈవ్ టీజింగ్,పోక్సో కేసు,గుడచ్,బ్యాడ్ టచ్, ఆత్మహత్యలు,డ్రగ్స్, బాల్య వివాహాలు,మహిళా చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. సమస్య వచ్చినప్పుడు 100కు డయల్ చేస్తే తక్షణమే స్పందిస్తామన్నారు.టీ సేఫ్ యాప్,మహిళల భద్రత,రక్షణ చర్యలు, తదితర అంశాలపై అవగాహన కార్యక్రమాల ద్వారా,చైతన్య పరుస్తున్నామని వివరించారు.షీ టీమ్ సభ్యులు ప్రత్యక్షంగా ఫిర్యాదులు తీసుకుంటారని,లేదా ఆన్లైన్ క్యూఆర్ కోడ్,వాట్సాప్ ద్వారా కూడా, స్వీకరిస్తామన్నారు. ఎవరైనా వేధింపులు, అసభ్య ప్రవర్తన, మాట్లాడడం వంటి సమస్యలు ఎదురైతే వెంటనే ధైర్యంగా పోలీసులకు తెలియజేయాలని సూచించారు. బాలికలు,మహిళలు ఎక్కడ ఉన్నా భద్రతగా ఉండటం పోలీసు శాఖ ప్రధాన బాధ్యత.పోలీసు శాఖ మీకు అండగా ఉంటుంది.మీ భద్రత కోసం 24 గంటలు సిద్ధంగా ఉన్నాం,తప్పు చేస్తున్న వారి మీద చర్య తీసుకోవడానికి మీ సమాచారమే వారిపై చట్ట పరమైన చర్యలకు ఆధారం అన్నారు. మహిళలు అత్యవసర పరిస్థితులలో.. రామగుండం పోలీస్ కమిషనరేట్ షీ టీం నెంబర్ 6303923700,పెద్దపల్లి జోన్ షీ టీమ్ నెంబర్ 8712659386 మంచిర్యాల జోన్ షీ టీమ్ నెంబర్ 8712659386 కి కాల్ చేసి,వాట్సాప్ ద్వారా సందేశం పంపించి లేదా డయల్ 100 కు కాల్ చేసి తక్షణ పోలీస్ సహాయం పొందాలని సీపీ సూచించారు.నవంబర్-2025 నెలలో రామగుండం కమిషనరేట్ షీ టీమ్స్ వద్ద మొత్తం పిటిషన్లు -68మొత్తం 68 పిటిషన్లలో 15 పిటిషన్లు రామగుండం షీ టీం వాట్సాప్ నంబర్ ద్వారా మరియు ప్రత్యక్షంగా షీ టీమ్స్ రామగుండం (పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాలు) కార్యాలయాలకు ఇవ్వబడినవి.53-రెడ్ హ్యాండెడ్ పిటిషన్లుఈ 15 పిటిషన్లలో ఎఫ్ ఐ ఆర్-04, పెట్టీకేసులు -04,కౌన్సిలింగ్ నిర్వహణ-02, హెచ్చరించి వదిలివేసినవి -05- షీ టీమ్స్ పెద్దపల్లి %డ% మంచిర్యాల జిల్లాల్లో పబ్లిక్ ఉండే ప్రాంతాలు, పార్కులు,షాపింగ్ మాల్ ప్రాంతాల్లో డీకాయ్ ఆపరేషన్లు నిర్వహించి మొత్తం 60 మంది ఆఖతాయి లను పట్టుకుని పెట్టీకేసులు నమోదు చేసి, తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ చేసి హెచ్చరించడం జరిగింది.మొత్తం 53 రెడ్-హ్యాండెడ్ కేసుల్లోపెట్టీకేసులు-05,కౌన్సిలింగ్ -26,హెచ్చరించి వదిలివేయడం-22నవంబర్-2025 లో నిర్వహించిన అవగాహన కార్యక్రమాలు..పెద్దపల్లి జిల్లా -29,మంచిర్యాల జిల్లా-34,మొత్తం-63,నవంబర్-2025 లో సందర్శించిన హాట్ స్పాట్స్పెద్దపల్లి జిల్లా -117,,మంచిర్యాల జిల్లా -115,మొత్తం -232.,

# సైబర్ మోసాలకు చెక్ పెట్టే దిశగా. తెలంగాణ పోలీసుల నూతన ఆవిష్కరణ

**- మీ భద్రతశా%మీ చేతుల్లోనే!.. ఆలోచించండి..చెక్ చేసుకోండిశా% సురక్షితంగా గా ఉండండి!**

**- సైబర్ మోసగాళ్లను దూరం పెట్టండి..ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్ పెట్టండి!..పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝూ**




రామగుండం డిసెంబర్ 3, (నిజం న్యూస్)తెలంగాణ రాష్ట్రంలో పెరుగుతున్న సైబర్ నేరాలను అరికట్టేందుకు,ప్రజల్లో అవగాహన పెంపుదలకు లక్ష్యంగా తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో(టి జి సి ఎస్ బీ)ఆధ్వర్యంలో "ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్" పేరుతో..6 వారాల రాష్ట్రవ్యాప్త సైబర్ భద్రత ప్రచార కార్యక్రమం ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని తెలంగాణ డీజీపీ,టి జి సి ఎస్ బి డైరెక్టర్ షికా గోయల్ మేడం మరియు సీనియర్ అధికారులు, విద్యార్థులు,ఇతర ప్రముఖులు ప్రారంభించారు.ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు రామగుండం కమీషనరేట్ పరిధిలో.. రామగుండం కమీషనర్ అంబర్ కిషోర్ ఝూ కమీషనరేట్ లోని పోలీస్ అధికారులు తమ పరిధిలోని విద్యార్థులు 2.12.2025న మధ్యాహ్నం 2.30 గంటలకు జూమ్ లింక్ ద్వారా..ఆన్‌లైన్‌లో ఈ కార్యక్రమంలో.. పాల్గొనడం జరిగింది.సైబర్ నేరాలపై విద్యార్థుల అవగాహన కోసం ప్రత్యేకంగా..ఆన్లైన్ వర్క్‌షాప్ నిర్వహించడం జరిగింది.అనంతరం ఆన్‌లైన్ ప్రతిజ్ఞ తీసుకోవడం,ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్ పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో.. అడిషనల్ డీసీపీ అడ్మిన్,గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్,సిసిపిఎస్ ఏసీపీ రంగారెడ్డి,ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్ సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, సిసిపిఎస్ ఇన్స్పెక్టర్ కృష్ణ మూర్తి,ఆర్ ఎస్ ఐ. మారుతీ,ఎన్ సిసి,ఎన్ ఎస్ ఎస్ క్యాండేట్స్,తదితరులు పాల్గొన్నారు.



# గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యం లో..సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన డీసీపీ




**- సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి**
**- పెద్దపల్లి డీసీపీ భూక్యా రాంరెడ్డి**

రామగుండం డిసెంబర్ 3, (నిజం న్యూస్)రాబోయే గ్రామపంచాయతీ ఎన్నికలను నేపథ్యంలో..పెద్దపల్లి డీసీపీ రామగిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని కల్వచర్ల,పన్నూరు, రత్నాపూర్,బేగంపేట్ గ్రామాల లోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గోదావరిఖని ఏసిపి మడత రమేష్ తో కలిసి,ప్రత్యక్షంగా సందర్శించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను పరిశీలించి, అక్కడి పరిసరాలను సమీక్షించి శాంతిభద్రతల పరంగా తీసుకోవాల్సిన పలు సూచనలను గుర్తించి సంబంధిత అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేశారు. ఎన్నికల సమయంలో.. ఎలాంటి ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడకుండా అవసరమైన అదనపు బందోబస్తు ఏర్పాటు చేయాలని కూడా సూచించారు.ప్రజలు భయభ్రాంతి లేకుండా తమ ఓటు హక్కును వినియోగించే వాతావరణం కల్పించడానికి,పోలింగ్ రోజు ఎలాంటి అక్రమాలు,ఉద్రిక్తతలు చోటుచేసుకోకుండా పోలీసులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో శాంతి భద్రతలు కట్టుదిట్టంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రతి ఓటరు భయభ్రాంతులు లేకుండా ఓటు హక్కును స్వేచ్ఛ గా వినియోగించుకునేలా పోలీస్ తరుపున అన్ని భద్రత ఏర్పాట్లు చేయడం జరుగుతుంది అని చట్టవ్యతిరేక చర్యలు ఎవరు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటమని డీసీపీ తెలిపారు.స్థానిక ప్రజలకు,అన్ని పార్టీల కార్యకర్తలకు శాంతి భద్రతలు,చట్టపరమైన నిబంధనలు,ప్రవర్తనా నియమావళిని పాటించాలని కోరారు.ఈ కార్యక్రమంలో..మంథని సిఐ బి.రాజు,రామగిరి ఎస్సై లు తాడవేని శ్రీనివాస్,పి.దివ్య తదితరులు పాల్గొన్నారు.

# హైకోర్టు ప్రాంగణంలో ఘనంగా జాతీయ న్యాయవాద దినోత్సవం

**- ప్రజలకు న్యాయం చేయడమే న్యాయవాద వృత్తి ధర్మం**
**- న్యాయవాద వృత్తి సమాజానికి దిక్సూచి**
**- తెలంగాణ ఉద్యమంలో న్యాయవాదుల పాత్రే కీలకం**
**- లాయర్స్ ఫోరం అధ్యక్షులు హై కోర్ట్ న్యాయవాది,నర్రి స్వామి**




చౌటుప్పల్,డిసెంబర్03(నిజం చెపుతాం):జాతీయ న్యాయవాద దినోత్సవం సందర్భంగా తెలంగాణ అత్యున్నత న్యాయస్థానం హైకోర్టు ప్రాంగణంలో హైకోర్టు బార్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఛాంబర్ లో హైకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు జగన్ ఇతర న్యాయవాదులతో ఘనంగా జాతీయ న్యాయవాద దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు,లాయర్స్ ఫోరం ఫర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్,హైకోర్టు ప్రముఖ న్యాయవాది నర్రి పాల్గొన్నారు.ఈ సందర్భంగా నర్రి స్వామి మాట్లాడుతూ.. న్యాయవాద వృత్తి అనేది ఒక నోబెల్ ప్రొఫెషన్.భారత స్వాతంత్ర ఉద్యమం మొదలుకొని భారత రాజ్యాంగ నిర్మాణం పూర్తి వరకు కూడా న్యాయవాదుల పాత్ర కీలకమైనది.అదే తరహాలో తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ ఏర్పాటులో కూడా న్యాయవాదుల పాత్ర అత్యంత ప్రధానమైనది. ప్రపంచంలో ఏ ఉద్యమాలైనా న్యాయవాదులే నాయకత్వం వహించారని తెలిపారు.అందుకే న్యాయవాది వృత్తి అనేది సమాజానికి ఒక దిక్సూచి లాంటిది అని తెలియజేశారు.జాతీయ న్యాయవాద దినోత్సవ సందర్భంగా న్యాయవాదులు అందరికి శుభాకాంక్షలు తెలియజేస్తూ రాష్ట్రవ్యాప్తంగా న్యాయవాదులు రాబోయే బార్ కౌన్సిల్ ఎన్నికల్లో నాకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరుతున్నాను అన్నారు.ఈ కార్యక్రమంలో హైకోర్టు అడ్వకేట్లు జాబ్ అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్ యాదవ్,న్యాయవాదుల సమితి అధ్యక్షుడు పద్మారావు,మల్లేష్ యాదవ్,గురువయ్య గౌడ్,మహేష్ బాబు,తదితర సీనియర్ జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

# అంకిరెడ్డిగూడెం బిజెపి సర్పంచ్ అభ్యర్థిగా పర్నె శ్రీనివాస్ రెడ్డి నామినేషన్





**- పలు వార్డులకు కూడా నామినేషన్లు సమర్పణ**
**- గ్రామ శివాలయం నుండి భారీ ర్యాలీ**
**- నామినేషన్ కార్యక్రమంలో భారీగా హాజరైన ప్రజలు**

చౌటుప్పల్,డిసెంబర్03 (నిజం చెపుతాం): చౌటుప్పల్ మండలం అంకిరెడ్డిగూడెం గ్రామ పంచాయతీ భారతీయ జనతా పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా అంకిరెడ్డిగూడెం గ్రామ ప్రజలు బలపరిచిన పర్నె శ్రీనివాస్ రెడ్డి,వార్డు సభ్యులుగా పోటీ చేయుచున్న అభ్యర్థులు అంకిరెడ్డిగూడెం శివాలయంలో పూజలు నిర్వహించారు.అక్కడి నుండి ర్యాలీగా బయలుదేరి గ్రామంలోని ప్రజలతో మమేకం అవుతూ నామినేషన్ కార్యక్రమం దగ్గరికి పెద్ద సంఖ్యలో వెళ్లి ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్ కు నామినేషన్ తన నామినేషన్ సమర్పించారు.అదేవిధంగా 1వ వార్డు సభ్యులుగా బత్తుల అనూష మహేష్ గౌడ్,4వ వార్డు సభ్యులుగా బత్తుల పద్మ జంగయ్య గౌడ్,7వ వార్డు సభ్యులుగా రాపోలు రేణుక సాయిలు,మరియు రాపోలు జయమ్మ,లక్ష్మయ్య,8వ సభ్యులుగా వలందాస్ మహేష్ గౌడ్ నామినేషన్లు సమర్పించారు.ఈ కార్యక్రమంలో మునుగోడు అసెంబ్లీ ఎన్నికల ఇన్చార్జి డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డి,చౌటుప్పల్ మండల బీజేపీ ఎన్నికల ఇన్చార్జి రమణగోని శంకరయ్య,చౌటుప్పల్ మున్సిపల్ అధ్యక్షురాలు కడారి కల్పనా యాదవ్,సీనియర్ నాయకులు దూడల బిక్షం గౌడ్,ముత్యాల భూపాల్ రెడ్డి,బత్తుల జంగయ్య గౌడ్,గుజ్జుల సురేందర్ రెడ్డి,పోలోజు శ్రీధర్ బాబు,దానోజు బిక్షమాచారి,రమణగోని దీపిక శంకరయ్య,ఉడుగు వెంకటేశం గౌడ్,కాసుల వెంకటేశం గౌడ్,పర్నె నర్సిరెడ్డి,కంచర్ల గోవర్ధన్ రెడ్డి,కడారి ఐలయ్య,ఎడ్ల మహేశ్వర్ రెడ్డి,బూత్ అధ్యక్షులు బత్తుల మహేష్ గౌడ్,మరియు అంకిరెడ్డిగూడెం ప్రజలు,పెద్ద ఎత్తున ఈ నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పారుపల్లి గ్రామాన్ని అభివృద్ధి చేస్తా

**- సర్పంచ్ అభ్యర్థి అనిత రంగయ్య గౌడ్**



ఆత్మకూర్(ఎం)డిసెంబర్ 3 (నిజం చెపుతాం) ఆత్మకూరు ఎం మండలం బీజేపీ బిఆర్ఎస్ బలపర్చిన పారుపల్లి సర్పంచ్ అభ్యర్థి లాగ్గని అనిత రంగయ్య గడపగడప తిరుగుతూ ప్రచారం చేశారు. అధికారం కాదు అభివృద్ధి ముఖ్యం అని ఓటర్లతో మమేకమై ముచ్చటించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లాగ్గాని రమేష్ గౌడ్,బూడిద రాములు, పోటీ చేసే వార్డు మెంబర్లు1వ వార్డు సుజాత, 2వ వార్డు బొద్దు సాగర్,3 వార్డు పోలేపాక జ్యోతి,4వ వార్డు, దయ్యాల రేణుక,5వ వార్డు కావ్య,6వ వార్డు బద్దీపడిగే హరీష్ రెడ్డి,7వ వార్డు బయ్యని సురేష్,8వ వార్డు వత్తూరి వీర సోమయ్య,సోమరాజ్, కిషన్ రెడ్డి, లక్ష్మినారాయణ,రాంరెడ్డి, మహేష్,కిష్టయ్య,కుమార్, చంద్రయ్య,కృష్ణమూర్తి,సురేష్,నర్సయ్య, ఐలయ్య, వీరస్వామి, మల్లారెడ్డి, మహేష్ ,తదితరులు పాల్గొన్నారు

# రహీంఖాన్‌పేట సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి చేస్తా

**- సర్పంచ్ అభ్యర్థి సుధాగాని కళావతి లింగయ్య**



ఆత్మకూర్(ఎం) డిసెంబర్ 3(నిజం చెపుతాం) మండలంలోని రహీంఖాన్ పేట గ్రామంలో బీఆర్ఎస్ బీజేపీ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి సుధాగాని కళావతి లింగయ్య ఇంటి ఇంటికి తిరిగి ఓటర్లను తనకు రాబోయే గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అన్నారు. గెలిపిస్తే రహీంఖాన్ పేట గ్రామాన్ని అభివృద్ధి చేస్తా అని పలు సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ప్రతి హిందువు హిందు మతం అభివృద్ధికి కృషి చేయాలి




చౌటుప్పల్,డిసెంబర్03 (నిజం చెపుతాం):చౌటుప్పల్ మండల కేంద్రంలోనిశ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప దేవాలయంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా బుధవారం వల్లూరు శివ ప్రసాద శర్మ-హర్షిని దంపతులు,కూతురు నాగ ప్రవళిక,కుమారుడు నాగసాయి హరీష్ శర్మ కుటుంబ సభ్యులు అన్నప్రసాద వితరణ చేశారు.ఈ సందర్భంగా అన్నదాన ప్రభు మాట్లాడుతూ.. ప్రపంచంలో ఉన్న ప్రతి హిందువు హిందు మత అభివృద్ధి కోసం కంకన బద్ధులై కృషి చేయాలి.అయ్యప్ప మాల హిందువుల ఐకమత్యానికి పునాదిరాయి అన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప దేవాలయం అధ్యక్షులుకామిశెట్టి భాస్కర్ గుప్త గురుస్వామి,వ్యవస్థాపక అధ్యక్షులు బొబ్బిళ్ల మురళి గురుస్వామి,ఉపాధ్యక్షులు తూర్పాటి శంకర్ గురుస్వామి, ప్రధాన కార్యదర్శి చింతల సాయిలు గురుస్వామి,గురుస్వాములు,అంతటి రాముగౌడ్,దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి,ఉప్పు ఆంజనేయులు,సుక్క సుదర్శన్,పెద్దగోని రమేష్ గౌడ్,బోరేం రాజశేఖర్ రెడ్డి,కుంటల శశికాంత్,మలిగే శ్రీను,పాశం కృష్ణ,దేప అనిల్,దొర్నాల పాండు,గుండెబోయిన అంజయ్య,పెంబర్ల గణేష్, పల్సం రాజేష్ గౌడ్,బోరేం శ్రవణ్ కుమార్ రెడ్డి,బాలాగోని మల్లేశం గౌడ్,రాముగౌడ్,లక్ష్మణ్ గౌడ్,కందుల వెంకటేశం,బొడ్డు రాజేందర్ రెడ్డి,జిట్ట శివకృష్ణ,ఇమ్మడి ఈశ్వర్,కేతరాజు మహేష్,తెజేశ్వర్,ఉప్పు దుర్గసాయి,మంద విజయ్ రెడ్డి,చెరుకుపల్లి కౌశిక్ రెడ్డి, జోగేరందర్,తదితరులు పాల్గొన్నారు.

# చౌటుప్పల్ కోర్ట్ బార్ అసోసియేషన్ సభ్యత్వం కొసం దరఖాస్తు

**- న్యాయవాది గట్టు మొగలయ్య ముదిరాజ్**




చౌటుప్పల్,డిసెంబర్03(నిజం చెపుతాం):చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధి తంగడపల్లి గ్రామానికి చెందిన గట్టు మొగులయ్య ముదిరాజ్ న్యాయవాదిగా నూతనంగా హైకోర్టు బార్ కౌన్సిల్ నమోదు పత్రం,గుర్తింపు కార్డు పొందారు.ఈ సందర్భంగా గట్టు మొగలయ్య ముదిరాజ్ బుధవారం చౌటుప్పల్ కోర్ట్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు,న్యాయవాది బాల్యం వెంకటాచలంను కలిసి బార్ అసోసియేషన్ సభ్యత్వం కొరకు దరఖాస్తు చేసుకున్నారు.ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు బాల్యం వెంకటాచలం మాట్లాడుతూ.. న్యాయవాద వృత్తులోనికి యువ న్యాయవాదులు రావడం మంచి పరిణామమన్నారు.న్యాయవాద వృత్తి గౌరవాన్ని పెంచుతూ వచ్చిన ప్రజలకు న్యాయం జరిగే విధంగా నడుచుకోవాలని తెలిపారు.గట్టు మొగలయ్య బార్ అసోసియేషన్ అధ్యక్షునికి ధన్యవాదాలు తెలపారు.

# సిఐటియు రాష్ట్ర మహాసభల పోస్టర్ విడుదల

ఆలేరు డిసెంబర్ 3 (నిజం చెపుతాం) ఐక్యత పోరాటం అనే నినాదంతో 1970లో సిఐటియు కార్మిక సంఘం ఆవిర్భవించిందని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లూరు మల్లేశం,జిల్లా నాయకుడు మొరిగాడి రమేష్ తెలిపారు.డిసెంబర్ 7,8 మరియు 9వ తేదీలలో జరగనున్న సిఐటియు 5వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిస్తూ,మహాసభల వాల్ పోస్టర్‌ను విడుదల చేశారు.కార్మిక వర్గ హక్కుల కోసం సిఐటియు ఏర్పాటైన నాటి నుంచి నిరంతరం పోరాటం చేస్తోందని,రైతులు వ్యవసాయ కార్మికుల సమస్యలకు సంఘీభావంగా నిలుస్తోందని నాయకులు పేర్కొన్నారు.కార్మికులు సాధించిన 29 చట్టాలను రద్దు చేసి,వాటి స్థానంలో 4 లేబర్ కోడ్లు తెచ్చి,8 గంటల పనిని 12 గంటలకు పెంచే కేంద్ర ప్రభుత్వ విధానాలను తీవ్రంగా విమర్శించారు.కార్మిక హక్కులను బలహీనపరుస్తున్న ఈ చర్యలకు వ్యతిరేకంగా ఐక్యంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ వర్గాలకు అప్పగించే విధానాన్ని కూడా వారు ఖండించారు.ఈ కార్యక్రమంలో హమాలి సంఘం కార్మికులు ఐలయ్య,చిన్ని,ప్రభాకర్,నర్సింలు,రాముడు,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.




# కబ్జాకు గురైన ప్రభుత్వ గ్రీన్ బెల్ట్ స్థలాన్ని స్వాధీనం చేసుకున్న కాకినాడ నగరపాలక సంస్థ

కాకినాడ, డిసెంబర్ 3 (నిజం ప్రతినిధి):కాకినాడ మున్సిపల్ కమిషనర్ ఎన్ వి వి సత్యనారాయణ ఆదేశాలతో టౌన్ ప్లానింగ్ డి సి పి కృష్ణారావు ఆధ్వర్యంలో టౌన్ ప్లానింగ్ సిబ్బంది రామ్మో మోహన్ రావు మరియు ఇతర సిబ్బందితో కలిసి కాకినాడ తొమ్మిదోవార్డులో పల్లంరాజు నగర్ లో ఎల్ పి నెంబర్ 134/90, టి ఎస్ నెంబర్.130/2 సిపి కబ్జాకి గురైన1000 గజాల ప్రభుత్వ గ్రీన్ బెల్ట్ స్థలంలో ఉన్న అక్రమ కట్టడాలని టౌన్ ప్లానింగ్ సిబ్బంది తొలగించి స్వాధీనం చేసుకున్నారు.దీని విలువ సుమారు 4 కోట్లు ఉంటుంది అని అంచనా ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ సిబ్బంది పోలీసులు తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# మోడరన్ పూర్వ విద్యార్థి కళ్యాణ్ పడాలకు మద్దతుగా నిలవండి -జి. వి. రావు

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)చల్లా శ్రీనివాస్.. జిల్లా బ్యూరో... డిసెంబర్ 4..నిజం చెపుతాం న్యూస్...బిగ్ బాస్ తొమ్మిదో సీజన్ నందు తన ఆటతీరుతో మాటతీరుతో అందరినీ ఆకట్టుకుంటున్న మోడరన్ విద్యాసంస్థల పూర్వ విద్యార్థి పడాల పవన్ కళ్యాణ్ కి అందరూ మద్దతుగా నిలిచి కళ్యాణ్ పడాల బిగ్ బాస్ విన్నర్ గా నిలిచేందుకు తోడ్పడాలని మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి. వి. రావు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా బుధవారం మోడరన్ విద్యాసంస్థల ప్రాంగణంలో బ్యానర్ ను జి.వి.రావు విద్యార్థుల స్టాఫ్ సమక్షంలో ఆవిష్కరించారు. అనంతరం జివి రావు మాట్లాడుతూ... విజయనగరానికి చెందిన పవన్ కళ్యాణ్ ఎన్టీఆర్ ట్రస్ట్ సౌజన్యంతో మోడరన్ విద్యాసంస్థల హాస్టల్ విద్యార్థిగా ఐదు నుండి పదవ తరగతి వరకు తమ సంస్థలో చదువుకున్నాడని తెలియజేశారు. అగ్ని పరీక్ష ఎపిసోడ్ తర్వాత మోడరన్ విద్యాసంస్థలకు వచ్చి తనను కలిసిన విషయాన్ని రావు ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ప్రస్తుతం ఉభయ తెలుగు రాష్ట్రాల్లో కళ్యాణ్ పడాల అనేకమంది అభిమానులను సంపాదించుకోవడం సంతోషంగా ఉందన్నారు. హాస్టల్ విద్యార్థిగా ఉ




న్న సమయంలో కూడా పవన్ కళ్యాణ్ మోడ్రన్ విద్యాసంస్థల వార్షికోత్సవ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచేవాడని పేర్కొన్నారు.888 6650 455 నెంబర్ కి మిస్ కాల్ ఇవ్వడం ద్వారా, అలాగే జియో హాట్ స్టార్ లో కళ్యాణ్ పడాలకు మద్దతుగా ఓటు వేయాలని రావు కోరారు.బిగ్ బాస్ కార్యక్రమం అనంతరం కళ్యాణ్ పడాల త్వరలో మోడరన్ విద్యాసంస్థలకు రానున్నట్లు ఈ సందర్భంగా జి.వి. రావు తెలియజేశారు. ఇంటర్ అకడమిక్ అడ్వైజర్ సి. హెచ్. శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

# అలయన్స్ శరవణ ఆధ్వర్యంలో అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం

కాకినాడ, డిసెంబర్ 3 (నిజం ప్రతినిధి): కాకినాడ రూరల్ తిమ్మాపురంలోని గ్రీన్ ఫీల్డ్ రెసిడెన్షియల్ స్కూల్ ఫర్ బ్లైండ్లో కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా రెండు బియ్యం సంచులను వార్డెన్ ప్రసాద్, కేర్ టేకర్ ఏ లక్ష్మిలకు అందజేశారు. క్లబ్ అధ్యక్షులు యాళ్ళ రత్నారావు మాట్లాడుతూ వికలాంగుల పిల్లలను ప్రోత్సహించడం ప్రతి పౌరుడి బాధ్యత అని, క్లబ్ తరపున ఇలాంటి సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని పేర్కొన్నారు.పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ కొవ్వూరి మునిరెడ్డి మాట్లాడుతూ వికలాంగులకు సౌకర్యాలు, అవకాశాలు కల్పించడం సమాన హక్కులున్న సమాజ నిర్మాణానికి చాలా అవసరమని తెలిపారు.క్లబ్ ఎక్స్‌టెన్షన్ చైర్మన్ దిలీప్ కుమార్ సధ్నాని మాట్లాడుతూ ఇలాంటి సేవా కార్యక్రమాలు అలయన్స్ సంస్థ యొక్క నిజమైన సేవా భావాన్ని ప్రతిబింబిస్తాయని అన్నారు. ప్రోగ్రామ్ చైర్మన్ యదవిల్లి మురళీధర్ మాట్లాడుతూ



భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు వికలాంగుల కోసం చేపడతామని తెలిపారు. క్లబ్ ట్రెజరర్ దామిశెట్టి శ్రీనివాస రావు, సింగబాబు కార్యక్రమంలో పాల్గొని బియ్యం సంచులను పాఠశాల వారికి అందజేశారు.

# ఆర్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో హిందూ సమ్మేళనాలు

కాకినాడ, డిసెంబర్ 3 (నిజం ప్రతినిధి): రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్‌ఎస్‌ఎస్) వందేళ్ళ వార్షిక వేడుకల పురస్కరించుకొని కాకినాడ నగరంలో ఉన్న 50 డివిజన్లతో పాటు రూరల్లో ఉన్న ఆరు డివిజన్లతో మొత్తం 56 హిందూ సమ్మేళనాలు నిర్వహిస్తున్నట్లు ఆర్‌ఎస్‌ఎస్ నాయకులు స్పష్టం చేశారు. ఆర్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో కాకినాడ హిందు సమ్మేళన నిర్వహణ సమితి ఈ కార్యక్రమాలను నిర్వహిస్తోంది. దీనికి సంబంధించిన వివరాలను కాకినాడ నగర హిందూ సమ్మేళనం నిర్వహణ సమితి అధ్యక్షులు నారాయణ మురళి కాకినాడ నరసన్ననగర్లో ఉన్న వ్యాస భవనంలో బుధవారం విలేకరుల సమావేశంలో వెల్లడించారు ఈ సందర్భంగా మురళి మాట్లాడుతూ హిందూ ఆచారాలు పండగలు నిర్వహించి హిందూ మత విశిష్టతను పెంపొందిస్తామన్నారు. హిందువుల ఐక్యతను ఈ సమ్మేళనం ద్వారా తీసుకొస్తామని చెప్పారు. దేశ శ్రేయస్సు కోసం ఆర్‌ఎస్‌ఎస్ పనిచేస్తుందని పంచ పరివర్తన పేరుతో ఈ కార్యక్రమాలను ఈ నెల ఆఖరి వరకు



నిర్వహిస్తామని మురళి చెప్పారు. నగర అధ్యక్షుడు టిఎస్వి ఆదిత్య శర్మ మాట్లాడుతూ హిందూ మతాన్ని కాపాడుకోవాలని ముఖ్య ఉద్దేశంతో ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు శర్మ చెప్పారు. ఈ సమావేశంలో ఆర్ఎస్ జిల్లా సంఘ్ చాలక్ సిహెచ్ విజయ ప్రకాష్, నగర కార్యవాహ వి బాలాజీ, ఆర్ఎస్ గోదావరి విభాగం సహ సంపర్క్ కే అప్పాజీ, రాష్ట్ర సంఘ చాలక్ వివి సుబ్బారావులతోపాటు సమితి అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# వినత పత్రాన అందజేసిన ఏ.పి.మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్





**- రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ బి. స్వామి బాబు.**

కాకినాడ, డిసెంబర్ 3 (నిజం ప్రతినిధి):కాకినాడ జిల్లా ఆసుపత్రులు, సమన్వయ అధికారి డాక్టర్. కె. మహేశ్వరరావు డి సి హెచ్ ఎస్ ని మరియు జిల్లా రెవెన్యూ అధికారి జె. వెంకట్రావు ని కలిసి వినతి పత్రం ఇచ్చిన ఏ. పి మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ బి. స్వామి బాబు, జిల్లా అధ్యక్ష,కార్యదర్శి ఏ. పద్మావతి, కార్యదర్శి ఎస్ ఎన్ వల్లి, ట్రెజరర్ టి.రాణి ఈ సందర్భంగా ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ బి.స్వామి బాబు మాట్లాడుతూ తేది 27-11-2025 న ఏరియా హాస్పిటల్, తుని కాకినాడ జిల్లా నందు సర్జరీ కేసు లో జరిగిన ఘటనపై పి. పద్మావతి, స్టాఫ్ నర్స్ విధులలో నిర్లక్ష్యం వహించిందని సర్వీసు నుంచి తొలగించి యున్నారు. ఆపరేషన్ థియేటర్ యందు స్టాఫ్ నర్స్ సహాయకురాలిగా మాత్రమే ఉంటుంది, డాక్టర్ ఇచ్చిన ఆదేశాలను పాటిస్తుంది. స్టాఫ్ నర్స్ సొంత నిర్ణయం ఏమి ఉండదు. ఆమె 13 సం ల సర్వీస్ లో ఎటువంటి రిమార్క్ లేదు. కనుక స్టాఫ్ నర్స్ అభ్యర్థన మన్నించి సమగ్ర విచారణ జరిపి వారి కుటుంబ ఆర్థిక పరిస్థితులను, మానసిక వేదనను పరిగణలో తీసుకొని, చిరు ఉద్యోగి అయిన పి. పద్మావతి స్టాఫ్ నర్స్ ఏరియా హాస్పిటల్ తుని వారిని తిరిగి సర్వీస్ లోకి తీసుకొని పునర్ నియామక ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. అందులకు సానుకూలంగా స్పందించిన జిల్లా సమన్వయ అధికారి డాక్టర్ కే మహేశ్వర రావు డిసిహెచ్ఎస్ మరియు జిల్లా రెవెన్యూ అధికారి జే. వెంకట్రావు పై అధికారులకు తెలియజేసి సమస్య పరిష్కరిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా ఏలేశ్వరం జగ్గంపేట తుని పెద్దాపురం సామర్లకోట పిఠాపురం పెదపూడి ప్రత్తిపాడు రౌతులపూడి తాళ్లరేవు ఆసుపత్రుల అధ్యక్షులు ఉపాధ్యక్షులు కార్యదర్శులు మరియు ఈసీ నంబర్లు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అయ్యా..!డిప్యూటీ సి.ఎం వారు మా మొర వినరా...?



**- పిఠాపురంలో రైతులు, కౌలు రైతులు కన్నీరు మున్నీరు...**

**- రైతుల సమస్యలపై 10 న పిఠాపురం లో పంట నష్ట పోయిన రైతుల అందోళన...**

నిజం చెపుతాం పత్రిక (స్పెషల్ బ్యూరో) పిఠాపురం :కాకినాడ జిల్లా,పిఠాపురం నియోజకవర్గం, పిఠాపురం లో ఏ రైతును కలిసిన మోంత తుఫాన్ రైతులకు అపార నష్టం కలిగించిందని రైతులు కన్నీరు మున్నిరవుతున్నారు. ఇప్పటి వరకు మొంత తుపాన్ సాయం అందలేదని, పండించిన పంట కు గిట్టుబాటు ధర లేదని రైతులు, కౌలు రైతులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. రైతులకు అండగా ఉంటామన్న కూటమి ప్రభుత్వం ఎక్కడ అని పిఠాపురం రైతులు ప్రశ్నిస్తున్నారు. పిఠాపురంలో ఓట్లతో గెలిపించుకొన్న ఉపముఖ్యమంత్రి సమస్యలు చెప్పుకోవడానికి కాన రావటం లేదని రైతులు పేర్కొన్నారు. ఎన్డిఏ ప్రభుత్వం రైతులకు జరుగుతున్న అన్యాయంపై సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు తాటిపాక మధు అవేదన వ్యక్తం చేశారు.రైతుల సమస్యలు పై సీపీఐ, ఏపీ రైతు సంఘం రాష్ట్ర సమితి పిలుపు మేరకు ఈ నెల 10 న పిఠాపురం లో పంట నష్టపోయిన రైతులతో కలసి ఆందోళన చేస్తామని మధు తెలిపారు. బుధవారం ఉదయం నుండి పిఠాపురం మండలం లో సీపీఐ , రైతు సంఘం జిల్లా కమిటీల ఆధ్వర్యంలో పంట పొలాలను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా తాటిపాక మధు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ లో 50 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు చేస్తామని,అందుకు గాను 6 కొట్ల70లక్షల గోనె సంచులు అందుబాటులో ఉంచుతామని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం తీవ్రమైన నిర్లక్ష్యం రైతుల పట్ల తీవ్ర నిర్లక్ష్యం వహించిందని ఆయన అన్నారు.రైతుల అభివృద్ధికి పంచసూత్రాలను ప్రచారం చేస్తుందని, కూటమి సర్కారు ఆధికారంలోకి వచ్చిన తరువాత పంచ పాపాలు చేసి రైతాంగని దగా చేసిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన మోసాలను నిలదీయడానికి ,ఖరీఫ్ సీజన్ లో రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తూ డిసెంబర్ 10 తేదీన రాష్ట్ర వ్యాప్తంగా వివిధ రూపాల్లో ఆందోళనలు చేపట్టాలని పార్టీ శ్రేణులు ,రైతాంగానికి పిలుపునిచ్చరు. కౌలు రైతులకు రుణాలు ఇవ్వాలని మొంథా తుపాను, ఆధిక వర్షాలు,వరదలు మరియు కరువు వలన పంటలు దెబ్బతిని నష్టపోయిన రైతులకు, కౌలురైతులకు వెంటనే ఇన్ పుట్ సబ్సిడీని చెల్లించాలిని మధు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి కె బోడకొండ, సహాయ కార్యదర్శి తోకల ప్రసాద్, పిఠాపురం కార్యదర్శి సాక రామకృష్ణ , ఏపీ రైతు సంఘం జిల్లా కన్వీనర్ నక్క శ్రీనివాస రావు, కె గోవింద్, రైతులు దొరబాబు, టీ ఏసుబాబు, గోవింద్ రాజాల నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.



# అన్నదాత మోములో చిరునవ్వే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**-మంత్రి సుభాష్**

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం), చల్లా శ్రీనివాస్.. జిల్లా బ్యూరో..డిసెంబర్ 3.. నిజం చెపుతాం న్యూస్...అన్నదాతల మోముల్లో చిరునవ్వులే ఈ దేశానికి నిజమైన సిరి సంపదలు అని, వ్యవసాయాన్ని లాభదాయకంగా మార్చడమే ప్రభుత్వ ధ్యేయమని,ఆధునిక పద్ధతుల ద్వారా ప్రకృతి సేద్యాన్ని తమ ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నట్లు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. బుధవారం రామచంద్రపురం రూరల్ మండలం కందులపాలెం లో జరిగిన రైతన్నా..మీకోసం కార్యక్రమంలో మంత్రి సుభాష్ పాల్గొని అన్నదాతలతో మాట్లాడారు. నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వ మద్దతు అనే అంశాలతో పంచ సూత్రాలతో అన్నదాతలకు అండగా నిలవడానికి రైతన్నా మీకోసం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇటీవల సంభవించిన ముంధా తుఫాన్ వల్ల రామచంద్రపురం నియోజవర్గంలో 31,500 రైతులకు గాను రూ. 31.85 కోట్ల మేర నష్టం వాటిలినట్లు ప్రభుత్వానికి నివేదిక పంపమన్నారు. అలాగే ధాన్యం కొనుగోలుకు రైతు సేవా కేంద్రాలు ఏర్పాటు చేసి 4 నుంచి 24 గంటలలోపు రైతుల అకౌంట్లో సొమ్ము చెల్లిస్తున్నామన్నారు. సేంద్రీయ వ్యవసాయంతో భూసార పరిరక్షణతో పాటు ఆరోగ్యకరమైన ఆహారం కూడా లభిస్తుందని అన్నారు. కూటమి ప్రభుత్వంలో రైతే రాజని, వారి సంక్షేమానికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటామన్నారు. రామచంద్రపురం ఆర్డీవో దేవరకొండ అఖిల మాట్లాడుతూ రైతులు ప్రకృతి వ్యవసాయం చేయాలని, వ్యవసాయాధికారులు సూచించిన విషయాలను



జాగ్రత్తగా పాటించి వాతావరణ మార్పులకు అనుగుణంగా పంటలు సాగు చేసుకోవాలన్నారు. ఎ ఏం సి చైర్మన్ అక్కల రిష్వంత్ రాయ్ మాట్లాడుతూ పెట్టుబడి సాయం కింద అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పథకం కింద రెండు విడతల్లో పీఎం కిసాన్ పథకంతో ఇప్పటికే రూ.14వేలు అందించడం జరిగిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో కేవలం రూ.13,500 మాత్రమే ఇచ్చి జగన్ ఇచ్చినమాట తప్పారని గుర్తు చేశారు. వ్యవసాయ అనుబంధ రంగాలను ప్రోత్సహించడంలో కూటమి ప్రభుత్వం ముందుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ వైట్ల శ్రీనివాసరావు(రాజబాబు) తెలుగుదేశం పార్టీ రూరల్ మండల అధ్యక్షులు కొత్తపల్లి శ్రీనుబాబు, సర్పంచ్ పెంకె కృష్ణవేణి, ద్రాక్షారామం సర్పంచ్ కొత్తపల్లి అరుణ, నియోజకవర్గ రైతు విభాగం అధ్యక్షులు బలుసు శివప్రసాద్, బీసీ సెల్ రాష్ట్ర నాయకులు పెంకె సాంబశివరావు, ఏఎంసీ డైరెక్టర్లు రాఘవేంద్ర, కొండపల్లి శ్రీనివాస్, ఎంపీటీసీ గుత్తుల అచ్యుత వేణి,వయిట్ల గజలక్ష్మి, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ డబ్బులలో ఇంటి పన్ను కోత

**- లోవకత్తురు గ్రామంలో జరిగిన సంఘటన...**

నిజం చెపుతాం పత్రిక (స్పెషల్ బ్యూరో) తుని, లోవకోత్తురు:కాకినాడ జిల్లా, తుని, లోవకొత్తూరులో వృద్ధవ్య వ్యక్తుల విషయలో, వాళ్ళనెలవారి పెన్షన్ డబ్బులలో పంచాయతీ సిబ్బంది కోత విధించిన సంఘటన చోటు చేసుకొంది. ఇంటి పన్ను కట్టించుకోమని ప్రభుత్వం జిఓ ఇచ్చిందా సార్..? అంటూ ఆ వృద్ధాప్యంలో ఉన్న ముసలి వారి గగ్గోలు బాధ వర్ణనాతీతం. వృద్ధాప్య పెన్షన్ ల విషయంలో ఇటు వంటి చర్యలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు గైకొంటుందా అని స్థానిక ప్రజలు విమర్శలు గుప్పిస్తున్నారు.ఈ పంచాయతీ లో జరిగిన సంఘటన లబ్దిదారులు అందరికివర్తించదా.! అని అధికారులు జులుం చూపిస్తారా..! అని స్థానికులు ప్రశ్నించారు.ఇదేంటని ప్రశ్నించిన పెన్షన్ విషయంలో లబ్ధిదారుల విషయంలో ఇంటి పన్ను కింద తగ్గించు కొన్నాట్టు చెప్పారా..? పంచాయతీ రాజ్ చట్టంలో పన్నులు చెల్లించకపోతే వృద్ధుల పెన్షన్ విషయం లో డబ్బుల్ని కట్ చేసుకున్నట్లు సచివాలయం అధికారులకు, పంచాయతీ అధికారికి, మండల ఉన్నత అధికారి వ్యక్తిగత ఆదేశాలు జారీ చేశారా... ఈ విషయంలో ఇంటి పన్నుకి, పెన్షన్‌కి లింక్ ఏంటి..? అంటూ నిలదీసిన సంభందించిన గ్రామ బాధితులు తెలిపారు.ఈ విషయం మీడియా కు చెప్పడంతో బెదిరింపులకి దిగుతున్నారని వారు ప్రస్తావించారు. వృద్ధాప్య పెన్షన్ లబ్దిదారులు ఈ విషయంలో సమగ్ర దర్యాప్తు నిర్వహించి పూర్తి దర్యాప్తు జిల్లా కలెక్టర్ వాస్తవంగా నిర్వహించాలని లోవకోత్తురు ప్రజలు పేర్కొన్నారు




# రైతులను అన్నివిధాలుగా ప్రభుత్వం ఆదుకుంటుంది



**- రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర**

మచిలీపట్నం, నిజం న్యూస్, కృష్ణా జిల్లా బ్యూరో.రాష్ట్రంలోని రైతులను అన్నివిధాలుగా కూటమి ప్రభుత్వం ఆదుకుంటుందని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. బుధవారం బందరు మండలం గుండుపాలెం లో రైతన్న మీకోసం జరిగిన కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్ర ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం రైతులను పూర్తిగా విస్మరించిందని ఆరోపించారు.రైతుల కష్టాలను పట్టించుకోకుండా వొదిలేసిందని విమర్శించారు.కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత కూటమి ప్రభుత్వం రైతాంగానికి పూర్తిగా అండగా నిలుస్తోందని చెప్పారు.మొన్న రాష్ట్రంలో సంభవించిన మొద తుఫాన్ ప్రభావం రైతులపై ఉండకుండా ప్రభుత్వం అన్నివిధాలుగా చర్యలు తీసుకుందని గుర్తుచేశారు.దానికారణంగానే రైతులకు కొద్దిపాటి నష్టంతో బయట పడ్డారని తెలిపారు.పంటల విషయంలో రైతులకు పూర్తి సహకారం అందిస్తున్నామని స్పష్టం చేశారు.రైతులు ఎటువంటి భయాందోళనకు గురవ్వద్దని సూచించారు.ఈ సందర్భంగా గుండుపాలెంలోని పశువుల ఆసుపత్రిని పరిశీలించారు.అలాగే రైతులతో కొద్దిసేపు ముచ్చటించారు.వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రజల పార్కులను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించకండి

**- కనీసం పార్కుల్నైనా మిగల్చండి**



కాకినాడ, డిసెంబర్ 3 (నిజం ప్రతినిధి ):కాకినాడ జిల్లా కలెక్టర్ గారు పార్కులను, ఉద్యానవనాలను కార్పొరేషన్ కు ఆదాయం పేరుతో ప్రైవేటు వ్యక్తులకు అప్పగించాలనే నిర్ణయానికి వ్యతిరేకంగా బుధవారం ఉదయం కాకినాడలో స్థానిక గాంధీనగర్ పార్కు వద్ద గాంధీ నగర్ పార్క్ వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పరస సురేష్ కుమార్ ఆధ్వర్యంలో నిరసన ఆందోళనలు జరిగాయి. ప్రజల పార్కులను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించోద్దని, పార్కు అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని, నినాదాలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సురేష్ కుమార్ మాట్లాడుతూ ప్రజల పార్కులను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించకండి అని, ప్రజలకు ఆహ్లాదం కల్పించేందుకు పార్కుల అభివృద్ధి కొరకు ప్రభుత్వమే ప్రత్యేక నిధులు కేటాయించాలని ఆయన అన్నారు. టెండర్లు పిలిచే విధానాన్ని పూర్తిగా రద్దు చేయాలని, ప్రజల పార్కులను ప్రభుత్వంలోనే కొనసాగించాలని, ఆనంద్ భారతి గ్రౌండ్, మెక్లోరిన్ గ్రౌండ్ తదితర ప్రాంతాల గ్రౌండ్ లను ప్రైవేట్ వ్యక్తులకు లీజుకి ఇచ్చి కార్పొరేషన్ కి ఆదాయం సమకూర్చుకోవాలని, ప్రభుత్వం పార్కులు ప్రైవేట్ వ్యక్తులుగా అప్పగించాలన్న నిర్ణయానికి వ్యతిరేకంగా సంతకాల సేకరణ చేపట్టామని ఆయన అన్నారు. అసోసియేషన్ సెక్రెటరీ ఆంజనేయులు మాట్లాడుతూ లక్షల కోట్ల రూపాయలతో టెండర్ పాడుకునే వ్యక్తి పార్కును తాను ఇష్టా సారాంశంగా మలుచుకుంటాడని, టెండర్ ఖర్చు చేసిన సొమ్మును తిరిగి ప్రజల వద్ద ముక్కు పిండి మరి వసూలు చేస్తారని, మొత్తం వచ్చేవరకు ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తారని, ప్రైవేట్ వ్యక్తులకు అప్పగిస్తున్న నిర్ణయాన్ని జిల్లా కలెక్టర్ గారు వెనక్కి తీసుకోవాలని ఆయన అన్నారు.అందుకే ప్రజల పార్కులను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించొద్దు ప్రభుత్వంలోనే కొనసాగించాలి, లేదంటే ప్రజల ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమాలు చేపడతామని, ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 మాసాలు గడుస్తున్న ఏ విధమైన అభివృద్ధి చెయ్యకపోగా ఉన్న పార్కులను ప్రైవేట్ వ్యక్తులుగా అప్పగించడం దుర్మార్గ చర్య అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గాంధీ, శాస్త్రి, కృష్ణ, నాయుడు, ప్రసన్న, సత్యనారాయణ, శర్మ, ప్రసన్న కుమార్, రాంబాబు, అప్పారావు, తదితర వాకర్స్, సెటిల్ టీం, యోగా టీం, ఎక్సర్సైజ్ తదితరులు పాల్గొన్నారు.

# క్విజ్ పోటీల్లో అనపర్తి జడ్పీహెచ్ఎస్ ఓల్డ్ టౌన్ విద్యార్థుల ప్రతిభా ప్రకాశం



అనపర్తి డిసెంబర్ 3(నిజం చెపుతాం న్యూస్)రిలయన్స్ ధీరూభాయి అంబానీ ఆధ్వర్యంలో నిర్వహించిన క్విజ్ పోటీల్లో జడ్పిహెచ్ఎస్ అనపర్తి (ఓల్డ్ టౌన్) విద్యార్థులు తమ ప్రతిభతో మెరిపించారు.ఈ పోటీల్లో తమలంపూడి సిరి దేవి (9వ తరగతి), తమలంపూడి శ్రీనివాస రెడ్డి (8వ తరగతి) లు 3వ ప్రైజ్ సాధించి పాఠశాల కీర్తిపతాకాన్ని ఎగురవేశారు.ప్రత్యేకంగా, ఈ ఇద్దరూ అక్క%-%తమ్ముడు కావడం గమనార్హం.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి కె. సుజాత గారు విద్యార్థులను అభినందిస్తూ, వారికి మార్గదర్శకత్వం అందించిన గైడ్ టీచర్ శ్రీ బంగారు నాయుడుకి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.ఉపాధ్యాయ బృందంలోని జి. సత్తిరెడ్డి,జి.పట్టాభి,బి.హరి ప్రసాద్ రావు, బి.వి. పద్మకుమారి,కె.పద్మావతి, ఏ.శ్రీలత,డి.శేషాయమ్మ, కె.సూర్య సతీష్ రాజా,ఎం.సురేష్,ఎం.డి.సఫీర్ అహమ్మద్, వి.వి.సత్యనారాయణమూర్తి, డి.స్రవంతి, కాలేషా, కే.శివశంకర్,ఎన్.ప్రశాంతి, కె. విజయ కుమారి, పి.మణికంఠ కుమార్, టి.ఉమ,ఎం.అనిరుధ్,మాలతి విద్యార్థులను అభినందించారు.ఇక మరింత గర్వంగా,తమలంపూడి సిరి దేవి తిరుపతిలో జరగబోయే రాష్ట్రస్థాయి కౌశల్ విభాగ పోటీలకు ఎంపిక కావడం పాఠశాల ఆనందాన్ని మరింతగా పెంచింది.

# ఆశీర్వదించండి, గ్రామ అభివృద్ధికి తోడ్పడండి




పాలేరు, సుర్దేపల్లి. డిసెంబర్ 03 ( నిజం చెపుతాం న్యూస్ )ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలం సుద్దేపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా, మన ప్రియతమ నాయకులు, బడుగు బలహీన వర్గాల ఆశ జ్యోతి, పేదల పెన్నిధి, మన తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆశీస్సులతో సుర్దేపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా ప్రకటించిన నేను అనగా గరిడేపల్లి సుజాత రామారావు అను నేను మన గ్రామ అభివృద్ధికి, తోడ్పడుతానని అధిష్టానం నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా, మన గ్రామాన్ని ఆర్థికంగా, సామాజికంగా, సాంఘికంగా, అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో నడిపిస్తానని, మనకు కావలసిన ప్రతి వనరులను సమకూర్చి, గ్రామాభివృద్ధి ధ్యేయంగా, నా వంతు కర్తవ్యంగా మీ అందరి సలహా సూచనలతో మన గ్రామాభివృద్ధికి తోడ్పడుతానని, మీరు నన్ను మీ తోబుట్టుగా ఆశీర్వదించి, మీరు మన గ్రామాభివృద్ధికి తోడ్పడతారని, త్వరలో జరగబోయే ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపిస్తారని నా రెండు చేతులు జోడించి ప్రార్థించుచున్నాను.

# మధిర మండలంలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ప్రజలు సహకరించాలి

**- సర్పంచ్ అభ్యర్థులకు మైక్ పర్మిషన్‌పై స్పష్టమైన సూచనలు**

**- ప్రచారంలో పాల్గొనే ఉద్యోగులపై చర్యలు తప్పవు: అధికారులు**

**- ఎన్నికల కోడ్ అమలు %-% 50 వేలకుపైగా నగదు వెంట తీసుకువెళ్లొద్దని హెచ్చరిక**



మధిర డిసెంబర్ 3 నిజం చెపుతాం మధిర మండల పరిధిలో స్థానిక సంస్థల ఎన్నికలు సమగ్రంగా, శాంతియుతంగా నిర్వహించేందుకు ప్రతి ఓటరు, ప్రతి అభ్యర్థి భూమిక కీలకమని అధికారులు సూచించారు. మండలంలో రెండు సర్పంచ్ పదవులు, 32 వార్డు సభ్యుల పదవులు ఏకగ్రీవంగా పూర్తయ్యాయని తెలిపారు.సర్పంచ్ పదవులకు పోటీ చేసే అభ్యర్థులు మైక్ పర్మిషన్ కోసం మీ సేవలో వంద రూపాయలు చలానా చెల్లించి తహసీల్దార్ కార్యాలయంలో అందజేయాల్సి ఉంటుందని, అనంతరం పోలీసు శాఖ నుంచి ఎన్వోసీ తప్పనిసరిగా తీసుకోవాలని అధికారులు స్పష్టం చేశారు. ప్రభుత్వం నుండి వేతనం తీసుకునే ఉద్యోగులు ఎన్నికల ప్రచారంలో పాల్గొంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఎన్నికల నియమావళి అమల్లో ఉన్నందున అయిదు పదివేల కంటే ఎక్కువ నగదు చేతిలో తీసుకువెళ్లొద్దని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించినట్లయితే సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేసేందుకు వెనుకాడబోమని వెల్లడించారు.ఈ మేరకు మధిర తహసీల్దార్ రాంబాబు, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, సీఐలు రమేష్, మధు, రూరల్ ఎస్సై లక్ష్మీ భార్గవి విలేకరుల సమావేశంలో వివరించారు.

# సర్పంచ్ అభ్యర్థులకు గుర్తులు కేటాయింపు

చర్ల డిసెంబర్ 3 ( నిజం చెపుతాం) చర్ల మండలంలో మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గుర్తులను కేటాయించారు కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి పూజారి సామ్రాజ్యం పర్సు గుర్తు ఎంపిక చేయగా బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి సోయం కృష్ణవేణి గుర్తు ఉంగరం. బిఎస్పి పార్టీ బలపరిచిన అభ్యర్థి గుర్రాల దుర్గాభవాని గుర్తు కత్తెర. బిజెపి పార్టీ సర్పంచ్ అభ్యర్థులుగా ఇద్దరు పోటీలో ఉండగా ఎట్టి ఆవని బాలు. గుర్తు. బిజెపి సర్పంచ్ మరో అభ్యర్థి. బేతంచర్ల నర్స వేణి బ్యాట్ గుర్తు ఎంపిక చేశారు. మేజర్ పంచాయతీలో 16 వార్డులకుగాను. 1) వార్డు. మెంబర్ పాసిగంటి సంధ్య. 4)కేసరి నవీన.6) వేల్పుల శివ.9)ఏలం రమేష్. 10) ముత్యాల శివప్రసాద్.13). పొడుపు గంటి సమ్మక్క. ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# జల్లేపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ స్వతంత్ర అభ్యర్థిగా విద్యావంతురాలు వెంపటి అనిత



తిరుమలయపాలెం డిసెంబర్ 3 నిజం చెపుతాం న్యూస్,, తిరుమలాయపాలెం మండలం జల్లేపల్లి గ్రామపంచాయతీలో ఈసారి ఎన్నికల రసవత్తరంగా మారు నుండి గ్రామ పరిధిలో లక్ష్యంగా చేసుకొని స్వతంత్ర అభ్యర్థి వెంపటి అనిత బరిలో దిగుతున్నట్లు ప్రకటించారు. విద్యావంతురాలుగా గ్రామానికి సేవ చేయాలను దృక్పథంతో ముందుకు రావడం స్థానికుల్లో చర్చనీయాంశమైంది.ఈ ఎన్నికల్లో విద్యావంతులు ను ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆమె అభిప్రాయపడింది. విద్యావంతుల ఆదరణతో గ్రామాభివృద్ధి మరింత వేగవంతమవుతుందని ఆధునిక సంకేతకాలు ప్రభుత్వ పథకాలు వినియోగం పారదర్శక పరిపాలన ఇవన్నీ విజేతను సాధ్యమని వెంపటానిత పేర్కొన్నారు.గ్రామంలో మౌలిక వసతులు అభివృద్ధి మహిళా సంక్షేమయువతకు అవకాశాలు శానిటేషన్ తాగునీటి సమస్యల పరిష్కారం అంటే అంశాలపై ప్రత్యేక దృష్టి పెడతానని ఆమె హామీ ఇచ్చారు.అభ్యర్థితో ప్రకటన తర్వాత గ్రామంలో పలువురు యువత మహిళలు విద్యార్థులు ఆమెకు మద్దతు ప్రకటించారు గ్రామ అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకొని ముందుకు వస్తున్న విద్యావంతుల అభ్యర్థులను ఆదరించాలని అనిత కోరుతున్నారు. జల్లేపల్లి ఎన్నికల బేడీ మొదలైన నేపథ్యంలో స్వతంత్ర అభ్యర్థి వెంపటానిత పోటీ గ్రామస్థాయిలో కొత్త చైతన్య ఉందని గ్రామస్తులు అభిప్రాయపడుతున్నారు.

# బోనకల్ కాంగ్రెస్‌లో భారీ చేరిక

**- సొంతగూటికి “మాజీ సొసైటీ అధ్యక్షుడు”**

**- గతం లో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడిగా పనిచేసిన అనుభవం**



బోనకల్ డిసెంబర్ 3 నిజం చెపుతాం బోనకల్ మండల కేంద్రమైన బోనకల్ గ్రామానికి చెందిన యార్లగడ్డ చిన్న నరసింహ గౌడ్ కాంగ్రెస్ కండువను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క సమక్షంలో బోనకల్ మండల కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో సొంతగూటికి చేరారు. గతంలో సుదీర్ఘకాలం కాంగ్రెస్ లో పనిచేసిన యార్లగడ్డ చిన్న నరసింహ పార్టీలో చురుకుగా పాల్గొంటూ భట్టి విక్రమార్కకు బోనకల్ లో ప్రధాన అనుచరులుగా ఉన్నారు . గతంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడిగా కూడా పనిచేశారు. అదేవిధంగా గ్రామ సొసైటీ అధ్యక్షులుగా కూడా పనిచేశారు. కానీ కొన్ని నాటకీయ పరిణామాల నేపథ్యంలో సొంత గూటిని వదిలిన యార్లగడ్డ చిన్న నరసింహ తిరిగి మరల కాంగ్రెస్ పార్టీలో చేరడం పట్ల తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ అవకాశం కల్పించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు, కాంగ్రెస్ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు పైడిపల్లి కిషోర్ కుమార్, గాలి దుర్గారావు, పాసంగులపాటి కోటేశ్వరరావు,చావా వెంకటేశ్వరరావు, పోటు వెంకటేశ్వర్లు, యార్లగడ్డ కృష్ణయ్య, మోర్ల మహేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# ఏన్కూర్ లో ఘనంగాప్రపంచ దివ్యంగుల దినోత్సవం



నిజం న్యూస్డిసెంబర్03( వైరా నియోజకవర్గ రిపోర్టర్ రాము)ఏన్కూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమాన్ని ఎంపీడీవో ఎంఆర్ఓ మరియు మండల విద్యాశాఖ అధికారులతో పాటు సీనియర్ ఉపాధ్యాయులు ఐఆర్పి స్పెషల్ ఎడికేటర్స్ పాల్గొనడం జరిగినది ప్రపంచ దివ్యంగుల దినోత్సవం ఉద్దేశించి ఎంఈఓ వాసవి దేవి సీనియర్ ఉపాధ్యాయులు రాఘవరావు గారు శ్రీధర్ స్పెషల్ ఎడిటర్ రవి కిరణ్ అరుణ్ మరియు ఐఆర్పి సాంబయ్య ముందుగా దివ్యాంగులైన పిల్లలకు శుభాకాంక్షలు తెలియజేసినారు వీరికి ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను మండల విద్యాశాఖ అధికారి అయినా వాసవి ఎస్ఏఎన్వి వాసవి దేవి తల్లిదండ్రులకు తెలియజేసినారు అదేవిధంగా సీనియర్ ఉపాధ్యాయులు ఐ ఆర్ పి స్పెషల్ ఎడ్యుకేటర్స్ తల్లిదండ్రులకు వీరి పట్ల ఏ విధంగా ప్రవర్తించాలో మరియు వీరు అన్ని రంగాలలో అందరితో సమానమని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమానికి వచ్చిన దివ్యాంగ పిల్లలకు పరుగు పందెం డ్రాయింగ్ మరియు పాటల పోటీలు నిర్వహించి పిల్లలకు బహుమతులు ప్రధానం చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి వచ్చిన తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలియజేసినారు.

# తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన యోధుడు శ్రీకాంతచారి

**- టిఆర్ఎస్ (డి) రాష్ట్ర అధ్యక్షులు నరాల సత్యనారాయణ**

భద్రాచలం డిసెంబర్ 3 (నిజం చెపుతాంన్యూస్)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన కాసోజు శ్రీకాంతాచారి, వర్ధంతి సందర్భంగా టిఆర్ఎస్ ( డి) ఘన నివాళులర్పించినదితెలంగాణ రాష్ట్ర సాధన కోసం అసువులు బాసిన అమరుడా నీకు జోహార్లు.తెలంగాణ రాదు అనే బెంగతో శ్రీకాంత చారి ఆనాడు ప్రాణత్యాగం చేయడం జరిగింది.నా ప్రాణం పోతే తెలంగాణ అయినా వస్తుంది అని తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఒంటిపై కిరోసిన్ పోసుకొని తను అనుభవించిన నరకం మాటల్లో చెప్పలేం. ఒక వీరుడు. ఒక పోరాట యోధుడు మాత్రమే చేయగల సాహసం మన శ్రీకాంతాచారి తెలంగాణ కోసం చేశాడుప్రత్యేక తెలంగాణ రావాలి.మన నిధులు మనకు రావాలి. మన నీళ్లు మనకు రావాలి. మన నియామకాలు మనకు రావాలి.మన పరిపాలన మనకు కావాలి.మన తెలంగాణ మనకు కావాలి అని ప్రాణత్యాగం చేసిన కాసోజు శ్రీకాంతాచారి తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఆదర్శప్రాయుడు,తెలంగాణ కోసం 1300 మంది అమరులయ్యారు ఆ అమరుల త్యాగ ఫలితంగా ఏర్పడిన తెలంగాణ ఈరోజు మనం అనుభవిస్తున్న తెలంగాణ.ఎందరో ప్రాణ త్యాగాలను అర్పించి తెలంగాణ కోసం పోరాడి చరిత్రలో నిలిచిపోయారు. తెలంగాణ కోసం అసువులు బాసిన ప్రతి కుటుంబానికినివాళులర్పించవలసిన బాధ్యత మన అందరి మీద ఉన్నది.యువకుడు ,ఒక్కడే కొడుకు తమ కుటుంబానికి నేనే ఆధారం అని తెలిసినప్పటికీ తల్లిదండ్రుల కంటే, తెలంగాణ నే ఎక్కువ అని భావించిన సామాజిక స్పృహ కలిగిన పోరాట యోధుడు శ్రీకాంతాచారి ఒంటిమీద కిరోసిన్ పోసుకొని చనిపోతూ చనిపోతూ జై తెలంగాణ జై జై తెలంగాణ అంటూ తన ప్రాణాలను విడిచిన పోరాట యోధుడు. తెలంగాణ ప్రజలే కాదు ప్రపంచ దేశాలలో ఉన్న తెలుగు ప్రజలు గర్వించదగ్గ బిడ్డ మన కాసోజు శ్రీకాంతాచారి వర్ధంతి సందర్భంగా ఆయనకు నివాళులర్పించడం మన బాధ్యత. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అసువులు బాసిన అమరుడా నీకు జోహార్లు. నీ ప్రాణ త్యాగాన్ని వెలకట్టలేం. నువ్వు ఎప్పటికీ మన తెలంగాణ గుండె చప్పుడు అని టిఆర్ఎస్ (డి) రాష్ట్ర అధ్యక్షులు నరాల సత్యనారాయణ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ (డి) నాయకులు కుమ్మరి బాలరాజు, పూనేమ్ సీత, భూక్యా హేమలత, భాగ్యశ్రీ, అజ్మీర పార్వతి, సృజన, రాణి, నాగేండ్ల రేణుక, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.




# సంచార్ సాథీ యాప్‌పై వెనక్కి తగ్గిన కేంద్రం

మొబైల్ ఫోన్‌లలో సంచార్ సాథీ యాప్ ప్రీ-ఇన్‌స్టలేషన్‌పై కేంద్ర ప్రభుత్వం వెనక్కి తగ్గింది. ప్రతిపక్షాల నుంచి వ్యతిరేకత వ్యక్తమైన నేపథ్యంలో, ఈ యాప్ ప్రీ-ఇన్‌స్టలేషన్ తప్పనిసరి కాదని కేంద్రం స్పష్టం చేసింది. ఈ మేరకు ముందస్తు ఇన్‌స్టలేషన్ ఉత్తర్వును వెనక్కి తీసుకుంది. కొత్త స్మార్ట్‌ఫోన్‌లలో, అలాగే ఇప్పటికే ఉన్న పరికరాల్లో సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ ద్వారా సంచార్ సాథీ యాప్‌ను ప్రీ-ఇన్‌స్టాల్ చేయాలని టెలికమ్యూనికేషన్స్ విభాగం (డీవోటీ) నవంబర్ 28న ఉత్తర్వులు జారీ చేసింది. అయితే, ఈ నిర్ణయంపై ఇప్పుడు కేంద్రం వెనక్కి తగ్గింది.సైబర్ నేరాల నుంచి రక్షణ కోసం సంచార్ సాథీ యాప్‌ను ముందస్తుగానే ఇన్‌స్టాల్ చేసి ఇవ్వాలన్న కేంద్రం ఆదేశాలు దుమారం రేపాయి. ఇది ప్రజల వ్యక్తిగత జీవితాల్లోకి చొరబడటమేనని ప్రతిపక్షాలు ఆందోళన వ్యక్తం చేశాయి.

# సిటీ స్టైల్ జిమ్ లో ఈనెల 7న జరిగే పవర్ లిఫ్టింగ్ ఎంపిక పోటీలను విజయవంతం చేయండి

భద్రాచలం డిసెంబర్ 3(నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:అసోసియేషన్ జనరల్ సెక్రటరీ జీవీ రామిరెడ్డి.భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ సెంటర్ నందు ఈనెల 7వ తారీఖున భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించే జిల్లాస్థాయి పవర్ లిఫ్టింగ్ ఎంపిక పోటీలలో పాల్గొనాలని క్రీడాకారులకు పిలుపునివ్వడం జరిగింది. ఈనెల 13, 14 తేదీలలో ఖమ్మంలో నిర్వహించే రాష్ట్రస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలకు, ఈ ఎంపిక పోటీలను నిర్వహించడం జరుగుతుందని జిల్లా జనరల్ సెక్రెటరీ జివి రామిరెడ్డి తెలిపారు. ఈ క్రీడలో పాల్గొనే క్రీడాకారులకు ఎంట్రీ ఫీజు ఉచితం,మరియు ఉచిత భోజన సదుపాయం కలదు. భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ సెంటర్ నందు ఉదయం 9 గంటలకు క్రీడాకారులకు బాడీ వేయింగ్ కార్యక్రమం ఉంటుంది.మరిన్ని వివరాలకు జిల్లా జనరల్ సెక్రెటరీ జివి రామిరెడ్డి 9966588688 నంబర్ను సంప్రదించగలరు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్




అసోసియేషన్ అధ్యక్షులు భోగాల శ్రీనివాస్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ జీవి రామిరెడ్డి, వైస్ ప్రెసిడెంట్, డాక్టర్ శివ రామకృష్ణ ప్రసాద్, కోశాధికారి మహంతి వెంకటకృష్ణాజి,నేషనల్ గోల్డ్ మెడలిస్ట్ డివి శంకర్రావు, జాతీయ స్థాయి క్రీడాకారిణి, మామిడి భూమిక, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# శివారు ప్రాంతాల అభివృద్ధి కి కట్టుబడి ఉన్నాము సర్పంచ్అభ్యర్థి మానే రామకృష్ణ

భద్రాచలం డిసెంబర్ 3:(నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం గ్రామ పంచాయతీ పరిధిలో గల జగదీష్ కాలనీ, ఎంపీ కాలనీ, ఏ ఎస్ ఆర్ కాలనీ, మనుబోతుల చెరువు, రాజీవ్ నగర్ కాలనీ, సీతారామ నగర్ కాలనీ, గోల్డుస్మిత్ కాలనీ,ఎంపీ కాలనీ అభివృద్ధి కి కట్టుబడి ఉన్నాము అని సిపిఎం, జీడీపి పార్టీ లు బలపరిచిన బి. ఆర్.ఎస్ సర్పంచ్ అభ్యర్థి మానే రామకృష్ణ అన్నారు.బుధవారం నాడు బి ఆర్ స్, సిపిఎం,జీడీపి వార్డు అభ్యర్థుల విజయం కంక్షిస్తు 8వవార్డు సున్నం గంగ,15వ వార్డు ఊకె పుష్పలత, 17వ వార్డు కణితి రాధ, 18వ వార్డు తెల్లం కామేశ్వరి గెలిపి%శీ%చలన్నారు.ఎన్నికల ప్రచారం లో కూటమి నాయకులు గుండు శరత్, గడ్డంస్వామి, చింత అరుణ, కోర్స



చినబాబు, వైవీ రావు, గౌతమి,లక్ష్మణ్, నాయుడు, మిడియం నాగమణి, స్వాతి, రవి, అన్ను, సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు అండగా ప్రజాసేవే నా లక్ష్యం

**- పైన అధికారం ఉన్నా లేకున్నా లోకల్ నాయకుల అండ తో మీ ఎంటా నేనుంటా,**

**- సు ద్ధవాగు తండా లో కాంగ్రెస్ అభ్యర్థి బానోతు రవి ( డీలర్ ) గెలుపు ఖాయం**



తిరుమలాయపాలెం డిసెంబర్ 3 నిజం చెపుతాం న్యూస్,,మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆశీస్సులతో సుధవాగు తండా గ్రామపంచాయతీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ నుండి అభ్యర్థిగా బానోతు రవి ఎంపిక చేయడం ఎంతో సంతోషదాయకమని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ఆశీస్సులతో.తంబూరి దయాకర్ రెడ్డి, రామ సహాయం నరేష్ రెడ్డికి సూచనల మేరకు సుద్ద వాగు తండా గ్రామపంచాయతీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యం మహిళల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తుందని మహిళలు ఆర్థికంగా ఎదగాలని వారికి స్వయం సహాయక సంఘాలకు పావలా వడ్డీ రుణాలు చిరు వ్యాపారులకు ఆర్థిక ప్రోత్సాహం ఆర్టిసి బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణం ప్రమాద బీమా ఇలాంటి ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యంగా పెట్టుకుందని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి శుద్ధ బాబు తండా గ్రామ ప్రజలంతా కాంగ్రెస్ అభ్యర్థి అయినా బానోతు రవి (డీలర్) ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన గ్రామ ప్రజలను కోరారు.వా

# ఆశీర్వదించండి, గ్రామ అభివృద్ధికి తోడ్పడండి.

పాలేరు, సుర్దేపల్లి. డిసెంబర్ 03 ( నిజం చెపుతాం న్యూస్ ) ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలం సుద్దేపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా, మన ప్రియతమ నాయకులు, బడుగు బలహీన వర్గాల ఆశ జ్యోతి, పేదల పెన్నిధి, మన తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆశీస్సులతో సుర్దేపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా ప్రకటించిన నేను అనగా గరిదేపల్లి సుజాత రామారావు అను నేను మన గ్రామ అభివృద్ధికి,



తోడ్పడుతానని అధిష్టానం నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా, మన గ్రామాన్ని ఆర్థికంగా, సామాజికంగా, సాంఘికంగా, అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో నడిపిస్తానని, మనకు కావలసిన ప్రతి వనరులను సమకూర్చి, గ్రామాభివృద్ధి ద్యేయంగా, నా వంతు కర్తవ్యంగా మీ అందరి సలహా సూచనలతో మన గ్రామాభివృద్ధికి తోడ్పడుతానని, మీరు నన్ను మీ తోబుట్టుగా ఆశీర్వదించి, మీరు మన గ్రామాభివృద్ధికి తోడ్పడతారని, త్వరలో జరగబోయే ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపిస్తారని నా రెండు చేతులు జోడించి ప్రార్థించుచున్నాను.

# అడవి జంతువులను వేటాడడానికి తయారు చేసిన నాటు బాంబును కొరికి కుక్క మృతి






**- సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు చేయొద్దు ఎస్పీ రోహిత్ రాజు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 3 : (నిజం చెప్పుతాం న్యూస్) కొత్తగూడెం. కొత్తగూడెం నడిబొడ్డులోని రైల్వేస్టేషన్ సమీపంలో బాంబు పెలడంతో స్థానిక ప్రజలు ఉల్లిక్కి పడ్డారు. రైల్వే ట్రాక్ పై ఉల్లిగడ్డ ఆకారంలోని నాటుబాంబును కొరికి ఒక కుక్క మృతి చెందడం జరిగిందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు.రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాల్లోని చెత్త పడేసే ప్రదేశం నుండి ఒక కుక్క తినే పదార్థంలా భావించి అడవి జంతువులను వేటాడటానికి తయారుచేసిన నాటుబాంబును రైల్వే ట్రాక్ మీదకు తీసుకువచ్చి కొరకడంతో అది ప్రేలి కుక్క అక్కడికక్కడే మృతి చెందడం జరిగిందని ఎస్పీ వివరించారు.నాటు బాంబులను చెత్తలో పడేసిన వ్యక్తుల గురించి పోలీసులు విచారణ చేపట్టడం జరిగిందని తెలిపారు.ఈ ఘటనలో మరేవిధమైన కోణం లేదని ఎస్పీ నిర్ధారించారు.కావునా ఎవరూ కూడా సోషల్ మీడియాలో ఈ విషయంపై తప్పుడు ప్రచారం చేయొద్దని కోరారు.

# బాలికల హైస్కూల్లో.. అమలు కానీ మెను..





**- పురుగుల భోజనం.. విద్యార్థుల అవస్థలు..**

**-పి వై ఎల్ జిల్లా ఉ పాధ్యక్షులు ముసలి సతీష్..**

చర్ల, డిసెంబర్ 3 (నిజం చెపుతాం) మండల కేంద్రంలోని పాత చర్ల బాలికల హైస్కూలును బుధవారం పీ వై ఎల్ యువజన సంఘం పీ డి ఎస్ యు విద్యార్థి సంగం సందర్శించారు .ఈ సందర్భగా విద్యార్థిని లను మెను సమస్యలపై అడిగి తెలుసుకున్నారు.గత నెల రోజులుగా గుడ్డు పెట్టడం లేదని అన్నంలో పురుగులు వస్తున్నాయని ఉడికి ఉడకని కూరలు నీళ్ల చారు పోస్తున్నారని విద్యార్థినీలు ఆవేదన వ్యక్తం చేశారు .ఈ సందర్భంగా పి వై యల్ ప్రగతిశీల యువజన సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షులు కామ్రేడ్ ముసలి సతీష్ మాట్లాడుతూ అన్నంలో పురుగులు వస్తున్న ఉపాధ్యాయులు పట్టించుకోవడంలేదని ఆరోపించారు విద్యార్థినీలు హెచ్ ఏం కి ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని అన్నారు తక్షణమే బాలికల స్కూల్ హెచ్ఎంపై పీ డి పై చర్యలు తీసుకోవాలని పి వై ఎల్ పి డి ఎస్ యు గా డిమాండ్ చేస్తున్నామన్నారు . ప్రభుత్వ పాఠశాలల్లో చేరండి బంగారు భవిష్యత్తు ఉంటుందని ప్రభుత్వాలు పాలకులు చెపుతున్నారు అని కానీ పాఠశాలలో చుస్తే పురుగుల అన్నం పెడుతున్నారు అని మెను ప్రకారం అసలు గుడ్లు పెట్టకుండానే బిల్లులు చేసుకుంటున్నారని ఆరోపించారు. మండల విద్యాశాఖ అధికారి ఎంఈఓ. తక్షణమే జిల్లా విద్యాశాఖ అధికారి డీఈవో చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు . విద్యార్థులకు మెను ప్రకారం గుడ్లు ఆకుకూరలు వారానికి మూడుసార్లు పెట్టాలని డిమాండ్ చేస్తున్నాం అని లేనియెడల విద్యార్థినీలను ఐక్యం చేసుకొని ఉ ద్యమాలు కొనసాగిస్తామని అన్నారు .

# -బిజెపిలో వర్గ పోరు..





చర్ల డిసెంబర్ 3 (నిజం చెపుతాం) మండల నాయకత్వం తీరుపై ప్రజలు కార్యకర్తలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. బిజెపి పార్టీలో ఎన్నికలవేళ వర్గ పోరు మొదలైంది జిల్లా నాయకత్వం బిజెపి మండల అధ్యక్షుడిగా నూపా రమేష్ ను నియమించింది. పంచాయతీ ఎన్నికల్లో చర్ల మండల బిజెపి సర్పంచ్ అభ్యర్థిగా ఎట్టి ఆమని నామినేషన్ దాఖలు చేశారు దీంతో ఇండిపెండెంట్ గా సర్పంచ్ కు నామినేషన్ వేసిన బేతం చర్ల.నర్సవేణి బిజెపిమరోవర్గం బిజెపి పంచాయితీ సర్పంచ్ గా ఎన్నిక చేయడంతో పార్టీలో కార్యకర్తలు కంగు తిన్నారు.. వర్గపోరుతో నాయకులు చేస్తున్న నీచ రాజకీయాలకు ఓటర్లు సందిగ్ధంలో పడుతున్నారు జిల్లా నాయకత్వం ఆదేశాల మేరకు మండల అధ్యక్షులు సర్పంచ్ అభ్యర్థిని ఎన్నిక చేశారని ఒక వర్గం చెపుతుంటే మరో వర్గం బిజెపి జిల్లా అధ్యక్షులు బైరెడ్డి. ప్రభాకర్ భద్రాచలం డివిజన్ నాయకులు కుంజా ధర్మ నాయకులు సమక్షంలో సర్పంచ్ అభ్యర్థి ఎన్నిక జరిగిందని చెప్పడం గమనార్హం సర్పంచ్ అభ్యర్థిగా పోటీలో ఉన్న బేతంచెర్ల నర్స వేణి గుర్తు బ్యాట్. అని. మరో వర్గం సర్పంచ్ అభ్యర్థి ఎట్టి ఆవని గుర్తు బాలు అని బిజెపి ఇరువర్గాల వారు తెలిపారు

# దత్తాత్రేయ స్వామి ఊరేగింపు ఘనంగా నిర్వహించారు

హుజూర్ నగర్ డిసెంబర్ 3 నిజం చెపుతాం న్యూస్ స్థానిక సాయిబాబా మందిరం నందు అంగరంగ వైభవంగా ఆలయ పూజారి శంకరాచార్య శర్మ ఆధ్వర్యంలో దత్త జయంతి ఉ త్సవాలు ప్రారంభం రేపు దత్త జయంతి పర్వదినాన్ని పురస్కరించుకొని నేడు సాయిబాబా మందిరం నుండి సాయిబాబా దత్తాత్రేయ స్వామి వార్ల ఊరేగింపు రదయాత్ర బిక్షాటన కార్యక్రమం నగరపురవీధులలో భక్తులచే ఘనంగా నిర్వహించినారు ఈ సందర్భంగా చెక్కభజన కళాకారులు చేసిన భజన వివిధ దేవతామూర్తుల రూపాలతో ఇచ్చిన ప్రదర్శన భక్తుల్ని విశేషంగా ఆకర్షించినాయి ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు త్రిపురమళ్ళ అంజయ్య ఓరుగంటి నాగేశ్వరావు మాట్లాడుతూ రేపు దత్త జయంతి సందర్భాన్ని పురస్కరించుకొని ఉదయం 5 గంటల నుండి 7 గంటల వరకు సాయిబాబా దత్తాత్రేయ మూలమూర్తులకు పంచామృతాలచే స్వయంగా భక్తుల స్వహస్తాలచే అభిషేకం జరుగుతుందని తదుపరి విశేష పూజ అనంతరం అన్నమయ్య భజన మండలి వారిచే సాయి నామ సంకీర్తన మధ్యాహ్న హారతి అనంతరం మహా అన్నప్రసాద వితరణ తిరిగి సాయంత్రం ఐదు గంటలకు మహిళా భక్తులచే



పూల పూజా జరుగుతుందని తెలిపినారు ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు గజ్జి ప్రభాకర్ , ట్రెజరర్ తొడుపునూరి శేఖర్, కుక్కడపు రామ్మోహన్రావు , జాయింట్ సెక్రెటరీ ఆకుల రాము , కొత్త శ్రీనివాసరావు,గుండా రమేష్ బాబు,పోలిశెట్టి వెంకటేశ్వర్లు, మైలవరపు నాగేశ్వరరావు, దయాకర్, ఉపేందర్, అనంతరాములు,నాని,గణేష్ , స్వామి, సీతారామయ్య,నాగలక్ష్మి రాజ్యలక్ష్మి, వెంకటలక్ష్మి కామేశ్వరమ్మ , సీత లత ,తదితరులు పాల్గొన్నారు

# 14 వ వార్డులో నీటి సమస్యల నుపరిష్కారం చేసిన మున్సిపాలిటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి

హుజూర్ నగర్ డిసెంబర్ 3 నిజం చెప్పుతాం న్యూస్సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరిస్తున్న హుజూర్నగర్ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేస్తున్న 14వ వార్డు ప్రాంత ప్రజలు వారం రోజుల నుంచి బోరు మోటర్, మరియు, హ్యాండ్ బోరు ఖరాబై 14వ వార్డ్ ప్రాంత ప్రజలు నీటి సమస్యతో బాధ పడుతు ఉన్నందున కమిషనర్ కి తెలియజేయగా వెంటనే పనులు ప్రారంభించి పరిష్కారం చేయడం జరిగింది అదేవిధంగా గతంలో కూడా పార్బర్ ఆయిల్ మిల్లు నుంచి వస్తున్న బూడిదపై, మరియు కోతుల సమస్యపై కమిషనర్ కి తెలియజేయగా వెంటనే సమస్యను పరిష్కరించినందుకు కమిషనర్ కి, సానిటరీ ఎస్సై కి, ఏఈ కి మా 14వ వార్డు ప్రాంత ప్రజల తరఫున ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది 14వ వార్డు ఇంచార్జ్ కోల్లపూడి యోహాన్, పెద్దారపు రామకృష్ణ, దుగ్గి



సైదులు, ఇందిరాల రమేష్, నమోజు నవీన్, కేతగాని రాము, గోవిందు రమేష్ నాగేశ్వరరావు, నరసింహారావు, బండి నాగేశ్వరరావుఅందరి తరపున కృతజ్ఞతలు తెలియజేశారు

## ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం



కోదాడ, డిసెంబర్ 03( నిజం చెపుతాం ) అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవంను పురస్కరించుకొని కోదాడకు సమీపంలోని అశోక్ నగర్ లో గల శనగల రాధాకృష్ణ మానసిక వికలాంగుల అనాధ ఆశ్రమంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. సంస్థ నిర్వాహకులు శనగల జగన్మోహన్ దివ్యాంగులతో కలిసి కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేసి అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 20 సంవత్సరాలకు పైగా తమ సంస్థ ఆధ్వర్యంలో ఎంతోమంది అనాధ పిల్లలు, దివ్యాంగులను చేరదీసి వారిలో ఆత్మస్థైర్యం నింపి ఆశ్రయం కల్పిస్తున్నామని అన్నారు. ప్రభుత్వం సహకారం అందిస్తే మరింత మందికి ఆశ్రయం కల్పించి ఆదుకుంటామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## హిందూ దేవుళ్లను కించపరుస్తూ మాట్లాడిన సీఎం మాటలను ఖండిస్తున్నాము

**- కొండ హరీష్ గౌడ**




హుజూర్ నగర్ డిసెంబర్ 3 నిజం చెపుతాం న్యూస్ హుజూర్ నగర్ పట్టణంలో భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు కొండ హరీష్ గౌడ్ ఆధ్వర్యంలో హిందూ దేవుళ్లను కించపరుస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసినటువంటి వ్యాఖ్యలను ఖండిస్తూ హిందువులకు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేయడానికి వెళ్లిన బిజెపి నాయకులను అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షులు కొండ హరీష్ గౌడ్ మాట్లాడుతూ హిందూ దేవుళ్ళపై అనుచిత వ్యాఖ్యలు చేసి హిందూ దేవుళ్లను కించపరిచే విధంగా మాట్లాడి హిందువుల మనోభావాలను దెబ్బతీసినటువంటి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు వెంటనే స్పందించి హిందువులకు క్షమాపణలు చెప్పాలని, ఒక వర్గం మెప్పుకోసం మీ యొక్క ఓటు బ్యాంకు రాజకీయాల కొరకు ఇలాంటి వ్యాఖ్యలు తగదని మీరు వెంటనే స్పందించి క్షమాపణలు చెప్పాలని లేనిచో ఈ యొక్క ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరిస్తున్నాం అని తెలిపారు. రాష్ట్రంలో, దేశంలో ఇలాంటి వాళ్ళందరికీ కూడా హిందువులంటే చులకన భావం ఉందని వీళ్ళ వీళ్ళ యొక్క స్వలాభం కొరకు హిందువుల మనోభావాలను దెబ్బతీస్తూ వాళ్ళని కించపరుస్తూ ఈ విధంగా చేయడం తరచూ జరుగుతుందని ఇలాంటివి మళ్లీ జరిగితే తీవ్ర పరిస్థితులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఈ ప్రభుత్వాన్ని తీవ్రంగా హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు చింతలపూడి ఉమామహేశ్వరరావు, జిల్లా నాయకులు జనిగల శ్రీనివాస్ గౌడ్, పట్టణ ప్రధాన కార్యదర్శి గుండా గోపి, ఉపాధ్యక్షుడు పైడిమర్రి విజయ్, కార్యదర్శి చుక్క హరీష్, నాయకులు కంటు నాగరాజు, మేకపోతుల వీరప్రసాద్, రాజు మరియు తదితర బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు

## కల్లూరు గ్రామం నుంచి భారీగా బిఆర్ఎస్ పార్టీ నుండికాంగ్రెస్ పార్టీలో చేరికలు.





నేరేడుచర్ల, డిసెంబర్ 3/నిజం చెపుతాం న్యూస్: రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మాత్యులు ఉత్తంకుమార్ రెడ్డిహూకాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేస్తున్నటువంటి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై నేరేడుచర్ల మండలం కల్లూరు గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి మాజీ సింగల్ విండో చైర్మన్ అనంత శ్రీనివాస్ గౌడ్, కొంజేటి కరుణాకర్ల ఆధ్వర్యంలో 50 కుటుంబాలు నేరేడుచర్ల మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొణతం చిన్న వెంకటరెడ్డి ఆధ్వర్యంలోహూహూకాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వారు మాట్లాడుతూ కల్లూరు గ్రామంలో కెప్టెన్ ఉత్తమ్కుమార్ రెడ్డి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసి ఉన్నారు ప్రస్తుత గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న చలసాని మంజుల ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని లక్ష్యంతో చేరికల కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కట్ట రామారావు, మాజీ మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్, మాజీ సింగిల్ విండో చైర్మన్ చలసాని శ్రీనివాసరావు గ్రామ కమిటీ అధ్యక్షుడు గుడిలో వెంకటేశ్వర్లుమాజీ సర్పంచ్ చింతమల్ల సైదులుహూహూమాజీ వైస్ ఎంపీపీ చలసాని మాధవరావు,,హూమార్కెట్ కమిటీ డైరెక్టర్ పట్టయ్యహూమత్స్యశాఖ చైర్మన్ వీరయ్య మాజీ కౌన్సిలర్ నాగయ్య మాజీ గ్రంథాలయ చైర్మన్ కర్రి సూరిబాబు బుడిగ రోశయ్య మట్టయ్యహూహూసస్సేన్ ఉప్పెల్లిహూవి అనంత సైదులు,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇషాక్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు సిద్ధపంగు రామకృష్ణ సాయి ఉదయ్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## విద్యుత్ శాఖ ఏ.ఈ.గా కుక్కడపు సృజన.



నేరేడుచర్ల, డిసెంబర్ 3/నిజం చెపుతాం న్యూస్: నేరేడుచర్ల మండల విద్యుత్ శాఖ అధికారిగా కుక్కడపు సృజన బుధవారం బాధ్యతలు చేపట్టారు ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ డీఈ వెంకట కృష్ణయ్య, ఏ డి ఈ నాగిరెడ్డి, పాలకీడు ఏ ఈ పందిరి శ్రీనివాస్, మేడిజర్ నుంచి బదిలీ అయిన ఏఈ రవి వర్మ సాబ్ డివిజన్ మేడిజర్ నుంచి బదిలీ అయిన ఏఈ రవి వర్మ సబ్ డివిజన్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నరు.

## దివ్యాంగుల పట్ల ప్రేమతో మెలగాలి

**- నాగారం మండల విద్యాధికారి వాసం ప్రభాకర్**



నాగారం డిసెంబర్ 03.నిజం చెపుతాందివ్యాంగుల పట్ల ప్రతి ఒక్కరు ప్రేమతో మెలగాలని నాగారం మండల విద్యాధికారి వాసం ప్రభాకర్ అన్నారు. ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని బుధవారం నాగారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి, అనంతరం వారికి ఆటల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగుల పట్ల ప్రతి ఒక్కరు దయ, ప్రేమతో మెలగాలన్నారు. దివ్యాంగులను ప్రోత్సహించి వారు ఎదుగుదలకు సహకరించాలన్నారు.వికలాంగుల సమస్యలను పరిష్కరించి వారికి ఆసరానిచ్చి,వారు గౌరవంగా జీవిస్తూ సాధారణ జనజీవనంలో భాగమై అన్ని హక్కులు పొందేలా చూడాలన్నారు.వికలాంగులకు సమాన అవకాశాలు, హక్కులు కలిపించి వారందరిని సమాజ అభివృద్ధిలో భాగం చేయాలన్నారు. అనంతరం క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి హెచ్ఎం వీరేష్, విజయ నగర్ కాలని హెచ్ఎం ఉమమహేశ్వరీ, %జఔాచీ% సి డబ్ల్యూ ఎస్ ఎన్ స్పెషల్ టీచర్ మీనా, మండల ఐ ఈ పి ఆర్ బాషా , ఉపాధ్యాయులు భాస్కర్, రమేష్, సి ఆర్ పి హరిప్రసాద్, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం




నేరేడుచర్ల డిసెంబర్ 3/నిజం చెపుతాం న్యూస్: ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ప్రాథమిక పాఠశాల చింతబండలోని భవిత కేంద్రంలో ప్రత్యేక అవసరాలు (%జఔాచీ% పిల్లలు) గల పిల్లలకులి ఆటల పోటీలు బీ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి విజేతలకు అందరికీ బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు .అక్కయ్య బాబుప్రాథమిక పాఠశాల నేరేడుచర్ల ఉపాధ్యాయురాలు .అనసూర్య ఉపాధ్యాయులు.చంద్రశేఖర్ రెడ్డిబీ ఐరప్:వెంకట రమణ విద్యార్థినీబీవిద్యార్థులు వారి తల్లిదండ్రులుబీ పాఠశాల సిబ్బంది అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## ఘనముగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు




హుజూర్ నగర్ డిసెంబర్ 3 నిజం చెపుతాం న్యూస్ ఎన్ఎస్పి క్యాంపు,హుజుర్ నగర్ నందలి భవిత కేంద్రం నందు సమగ్ర శిక్షా అభియాన్ – విద్యాశాఖ ,సూర్యాపేట జిల్లా ఆధ్వర్యంలో “ ప్రపంచ దివ్యాన్గుల దినోత్సవము” ఘనంగా నిర్వహించడం జరిగింది.ఇట్టి కార్ర్యక్రమంకు మండల విద్యాధికారి సైదా అధ్యక్షత వహించడం జరిగింది వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ దివ్యాన్గుల చిన్నారులలో వైకల్యం అనేది వారి శరీరానికే గాని వారి మనసుకు కాదని వారి నైపుణ్యానికి అనుగుణంగా తర్ఫీదు నివ్వడానికే భవిత కేంద్రాలు ఉన్నవని వీటిని తల్లిదండ్రులు సక్రమంగా ఉపయోగించుకోవాలని మరియు సమగ్ర శిక్షా వారు ఉచిత ఉపకరణాలు,ఉచిత ఆపరేషన్స్ మరియు అలోవెన్సెస్ తదితరములు అన్ని ఇవ్వడం జరుగుతుందని,ఫీజియోథెరపి సేవలు గూడా ఇవ్వడం జరుగునని కాబట్టి భవిత కేంద్రం నందలి ఐఈఆర్పి ఎఫ్ ఆర్ పి సేవలను వినియోగించుకోవాలని కోరనైనది.అటు పిమ్మట షేక్ సైదులు సార్(తనూజ స్కూల్ ) బాబు మనీజ్ పుట్టినరోజు సందర్భంగా మరియు రాజారత్నం గారు (నవరాజ్ ఆటోమొబైల్స్) వారు సంయుక్తంగా చిన్నారులకు ఇచ్చిన 30 ఇవ్వడం ఆ దుప్పట్లను వారు ఈ కార్యక్రమం నందు చిన్నారులకు ఇవ్వనైనది.తదనంతరం ఆటలలో పాల్గొన్న ప్రతి ఒక్క చిన్నారికి బహుమతులను,షీల్డ్ లను అంది%శీ%చడం జరిగింది,ర్యాలీ నిర్వహించడం జరిగెను.అలాగే నందిపాటి సైదులు (స్కూల్ అసిస్టెంట్ మఠంపల్లి )వారి బాబు తేజా ప్రభాస్ పుట్టినరోజు సందర్భంగా ఈ చిన్నారులకు 30 స్వీట్ బ్రెడ్స్, చిక్కుల గోవింద్ సార్ (రెడ్డి బజార్ వీధి వాస్తవ్యులు) పిల్లలకు అరటిపండ్లు అందించడం జరిగింది.ఇంకా ఈ కార్యక్రమంలో జడ్.పి.హెచ్.ఎస్ బి ఇంచార్జి హెచ్ ఎం మహబూబ్ జానీ గారు , పి ఎస్ హెచ్ఎం సుహాసిని మేడం,ఫీజియోథెరపిస్ట్ డాక్టర్ మీరా , స్పెషల్ ఎడ్యుకేటర్స్ వనజ మేడం,శ్రీనివాస్, ఉపేందర్ గార్లు మరియు భవిత కేంద్రము నిర్వాహకులు ఎల్ఈఆపి పెండెం శ్రీనివాస్ ఎల్ ఈ ఆర్ పి గోవింద్ సి ఆర్ పి లు సైదులు,బ్రహ్మం,కేర్ గివ్ వాలంటీర్ నాగమణి మరియు హుజుర్నగర్ మండలం నందలి దివ్యాంగ చిన్నారులు వారి వారి తల్లిదండ్రులు పాల్గొనైనది

## తెలంగాణ అమరవీరుడు శ్రీకాంత్ చారికి ఘన నివాళి



హుజూర్ నగర్ డిసెంబర్ 3 నిజం చెబుతాం న్యూస్ హుజూర్నగర్ పట్టణంలోని విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ అమరవీరుడు శ్రీకాంత్ చారి 16 వర్ధంతి సందర్భంగా తెలంగాణ ఉద్యమకారులు మరియు బీసీ సంఘం నాయకులు ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ కోసం ప్రాణాలర్పించిన శ్రీకాంతాచారి మరణం తెలంగాణ మలి ఉద్యమానికి ఊపిరి పోసిందని కొనియాడారు

ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులుచేపూరి నరసింహ చారి బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు ధూళిపాల శ్రీనివాసరావు పద్మశాలి సంఘం అధ్యక్షులు బొడ్డు గోవిందరావుతెలంగాణ ఉద్యమకారులు చిలక రాజు అజయ్ కుమార్ దొడ్డ నరసింహారావు నగేష్ రాథోడ్ ములకలపల్లి రాంబాబు కొండేటి శ్రీనివాస్ విశ్వ బ్రాహ్మణ సంఘం బీసీ సంఘం నాయకులు రాగి రాజశేఖర్ కొత్తూరి బ్రహ్మచారి నాగాచారి శెట్టిశ్రీనివాస్ బండి నాగేశ్వరరావు విశాఖ కస్తాల రామయ్య కుట్టు శేఖర్ కంబాల సీతమ్మ ఇందిరమ్మ రవికుమార్ గుంటి యాదగిరి తదితరులు పాల్గొన్నారు

## సర్పంచ్ నామినేషన్ల కేంద్రాన్ని పరిశీలించిన సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ.




నేరేడుచర్ల, డిసెంబర్ 3/నిజం చెపుతాం న్యూస్: మూడవ విడతలో నామినేషన్లు జరుగుతున్న నేరేడుచర్ల మండలం దిర్శించర్ల గ్రామంలో ఎన్నికల నామినేషన్ కేంద్రాన్ని జిల్లా ఎస్పీ నర్సింహా ఐపీఎస్ , కోదాడ డీస్పీ శ్రీనివాస్ రెడ్డి, సర్కిల్ ఇన్స్పెక్టర్ చరమంద రాజు లతో కలిసి పరిశీలించారు. 100 మీటర్ల పరిధి ఆంక్షలు పటిష్టంగా అమలు చేయాలని అనుమతులేని వ్యక్తులు నామినేషన్ కేంద్రంలోకి రాకుండా జాగ్రత్త పడాలని ఎన్నికల అధికారి సూచించిన నియమ నిబంధనలను పటిష్టంగా అమలు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ నరసింహ మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికల నియమావళిని పటిష్టంగా అమలు చేయడానికి జిల్లా పోలీస్ శాఖ పటిష్టంగా పనిచేస్తుందని తెలిపారు. ఎన్నికల సందర్భంగా గ్రామాల్లో సమస్యలు సృష్టించే అవకాశం ఉన్న వ్యక్తులను 5 లక్షల వరకు ముందస్తు బైండోవర్ చేస్తున్నామని అన్నారు. మూడు విడతల్లో 1500 మంది సిబ్బంది కల్పిస్తున్నామని తెలిపారు. మొదటి విడతలో 47 సమస్యాత్మక గ్రామాలను, రెండవ విడతలో 65 సమస్యాత్మక గ్రామాలను, మూడవ విడతలు 58 సమస్యాత్మక గ్రామాలను గుర్తించామని ప్రతి గ్రామంలో ప్రతిష్ట భద్రతను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో నేరేడుచర్ల తాసిల్దార్ సైదులు గౌడ్ ఎస్సై రవీంద్ర కుమార్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

## చత్తీస్గడ్ రాష్ట్రం బీజాపూర్.. భారీ ఎన్కౌంటర్..

**- 2ఇద్దరు జవాన్లు 12 మంది మావోయిస్టులు. మృతి**

**- భారీగా ఆయుధాలు స్వాధీనం..**





ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో కె వెంకటేశ్వర్లు నవంబర్ 3 (నిజం చెపుతాం) చతీష్ గడ్ రాష్ట్రం బీజాపూర్ దంతెవాడ జిల్లాల సరిహద్దుల్లోని పశ్చిమ బస్తర్ అడవులు బుధవారం కాల్పుల మోతతో దద్దరిల్లాయి.ఈ ప్రాంతంలోని కేశ్ కుతుల్ అడవుల్లో భద్రత బలగాలకు,మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో 12 మంది మావోయిస్టులు మృతి చెందగా ముగ్గురు జవానులు అమరులయ్యారు.మరో ఇద్దరు డిఆర్జి జవానులు గాయపడ్డారు.మావోయిస్టులు ఉన్నారనే పక్కా సమాచారంతో దంతెవాడ, బీజాపూర్ జిల్లాల రిజర్వ్ ఫోర్స్,ఎస్టిఎఫ్,కోబ్రా, సిఆర్పిఎఫ్ సంయుక్త బలగాలు కేశ్ కుతుల్ అటవీ ప్రాంతంలో ఉదయం 9 గంటలకు సెర్చింగ్ ఆపరేషన్ ప్రారంభించారని వారికి సాయుధ మావోయిస్టులు తారసపడి కాల్పులు ప్రారంభించారని భద్రతా బలగాలు కూడా ధీటుగా స్పందించి ఎదురు కాల్పులు జరిపారని పోలీస్ అధికారులు వెల్లడించారు.కాల్పుల అనంతరం ఘటనా స్థలాన్ని శోధించగా 12మంది మావోయిస్టుల మృతదేహాలు లభించాయని తెలిపారు.కాగా ఎదురు కాల్పుల్లో ముగ్గురు డిఆర్జి జవానులు అమరులయ్యారు మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారని వారికి చికిత్స అందిస్తున్నారని పోలీస్ అధికారులు తెలిపారు.ఈ ఎన్కౌంటర్ గురించి బస్తర్ రేంజ్ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ పి సుందర్ రాజ్ మాట్లాడుతూ రెండు జిల్లాల సరిహద్దుల్లో మావోయిస్టు వ్యతిరేక ఆపరేషన్ ఇంకా కొనసాగుతున్న కారణంగా సవివరణాత్మకంగా సమాచారం ఇవ్వలేక పోతున్నామని ఆపరేషన్ పూర్తయిన తర్వాత అధికారిక సమాచారం ఇస్తామని తెలిపారు.ఎదురు కాల్పుల్లో డిఆర్జి హెడ్ కానిస్టేబుల్ మోను వాడారి,డిఆర్జి కానిస్టేబుళ్ళు దుకారు గొండె,రమేష్ సోడి లు అమరులైయ్యారు.డాక్టర్ సోమదేవ్ యాదవ్ అనే డిఆర్జి సిబ్బంది తీవ్రంగా గాయపడ్డాడు.ఆయనకు ప్రస్తుతం వైద్య చికిత్సలు జరుగుతున్నాయని పోలీస్ వర్గాలు తెలిపాయి.ఘటనా స్థలంలో ఎస్ ఎల్ ఆర్, 303, ఇన్సాస్ తుపాకులను, పేలుడు సామాగ్రిని స్వాధీనం చేసుకున్నామని ఇంకా సెర్చింగ్ ఆపరేషన్ జరుగుతుందని ఆపరేషన్ పూర్తయిన తర్వాత తదుపరి వివరాలను వెల్లడిస్తామని వారు తెలిపారు.

# సర్పంచ్ అభ్యర్థులకు గుర్తులు కేటాయింపు.

చర్ల డిసెంబర్ 3 ( నిజం చెపుతాం) చర్ల మండలంలో మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గుర్తులను కేటాయించారు కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి పూజారి సామ్రాజ్యం పర్సు గుర్తు ఎంపిక చేయగా బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి సోయం కృష్ణవేణి గుర్తు ఉంగరం. బిఎస్పి పార్టీ బలపరిచిన అభ్యర్థి గుర్రాల దుర్గాభవాని గుర్తు కత్తెర. బిజెపి పార్టీ సర్పంచ్ అభ్యర్థులుగా ఇద్దరు పోటీలో ఉండగా ఎట్టి ఆవని బాలు. గుర్తు. బిజెపి సర్పంచ్ మరో అభ్యర్థి. బేతంచర్ల నర్స వేణి బ్యాట్ గుర్తు ఎంపిక చేశారు. మేజర్ పంచాయతీలో 16 వార్డులకుగాను. 1) వార్డు. మెంబర్ పాసిగంటి సంధ్య. 4)కేసరి నవీన.6) వేల్పుల శివ.9)ఏలం రమేష్. 10) ముత్యాల శివప్రసాద్.13). పొడుపు గంటి సమ్మక్క. ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. చిన్న మిడిసిలేరు గ్రామపంచాయతీలో 1) వార్డు మెంబర్ గా పోడియం వీరన్న.2) వార్డు మెంబర్ గా కనితి ప్రసాద్.3) కొమరం శ్రీను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు

# హిందూ దేవుళ్ళపై వ్యాఖ్యలు సరికాదు

**- రంగారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ సాంస్కృతిక శాఖ కో కన్వీనర్ కర్రెడ్ల నరేందర్ రెడ్డి**



కేశంపేట డిసెంబర్ 03(నిజం చెపుతాం)సీఎం రేవంత్ రెడ్డి హిందూ దేవుళ్ళపై చేసిన వాఖ్యలపై కర్రెడ్ల నరేందర్ రెడ్డి మాట్లాడుతూ హిందూ బంధువులారా స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులను ఓడించి హిందువుల సత్తా ఏంటో చూపించాలని కోరుతున్నాను.సీఎం రేవంత్ రెడ్డి మీరు నోరు అదుపులో పెట్టుకుంటే బాగుంటుందని హెచ్చరిస్తున్నాం, మా హిందూ దేవుళ్ళపై చేసిన వ్యాఖ్యలు, మీరు మిగతా మతాల దేవుళ్ళపై చేసే దమ్ముందా అని అడుగుతున్నాం. మొన్న జూబ్లీ ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీ అంటే ముస్లిం పార్టీ అని వ్యాఖ్యానించారు ఇప్పుడు మా హిందూ దేవుళ్ళ పై వాక్యాలు చేసి మీ యొక్క నిజస్వరూపం బయట పెట్టుకున్నారు. రాజకీయ స్వలాభాల కోసం ఒకరిని కించపరిచేలా మాట్లాడుతూ మీ గొయ్యి మీరే తవ్వుకుంటున్నారు, ఇకనైనా మీ విహార శైలిని మార్చుకోకుంటే తగిన పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉ ంటుందని హెచ్చరిస్తున్నాం ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులు ఖర్చు కోట మహేష్, కుమార్ గుప్తా పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత కేశంపేట మాజీ జెడ్పీటీసీ విశాల శ్రావణ్ రెడ్డి



కేశంపేట్ డిసెంబర్ 03 (నిజం చెపుతాం) కేశంపేట మండల పరిధిలో నిసంగెం గ్రామానికి చెందిన ఆవుసుల శేఖర్ అనారోగ్యంతో మృతి చెందారు. ఈ నేపథ్యంలో వారి కుటుంబాన్ని ఆదుకునేందుకు కాంగ్రెస్ పార్టీ కేశంపేట్ మాజీ జెడ్పీటీసీ విశాల శ్రావణ్ రెడ్డి మానవతా దృక్పథంతో ముందుకొచ్చారు. శేఖర్ కుటుంబానికి రూ.5,000 ఆర్థిక సాయాన్ని అందించి, ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.వారికి మనోధైర్యాన్ని కల్పిస్తూ, కుటుంబానికి అండగా ఉ ంటామని తెలిపారు.

# భారీ ప్రైజ్‌మనీతో హైదరాబాద్‌లో 'ఏకాగ్రా ఇంటర్నేషనల్ ఓపెన్ రాపిడ్ చెస్ టోర్నమెంట్'

**%-%డిసెంబర్ 20-21 తేదీల్లో ప్రారంభం.**




సోమాజిగూడ, డిసెంబర్ 3(నిజం చెప్తాం): తెలంగాణలో మొట్టమొదటిసారిగా రూ. 22,22,222 నగదు బహుమతులతో కూడిన అతిపెద్ద ఓపెన్ రాపిడ్ చెస్ టోర్నమెంట్‌ను ఏకాగ్రా చెస్ అకాడమీ నిర్వహిస్తోంది. డిసెంబర్ 20, 21వ తేదీల్లో హైదరాబాద్‌లోని హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో ఈ రెండు రోజుల టోర్నమెంట్ జరగనుందని ఏకాగ్రా ఇంటర్‌నేషనల్ చెస్ టోర్నమెంట్ వైస్ చైర్మన్, ప్రముఖ పాత్రికేయుడు, నంది అవార్డు గ్రహీత షరీఫ్ మహ్మద్ అన్నారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ... "తెలంగాణలో ఇంత పెద్ద ఓపెన్ రాపిడ్ టోర్నమెంట్ ఇదే తొలిసారి. మొత్తం రూ. 22,22,222 నగదు బహుమతులను విజేతలకు పంచుతాం" అని ప్రకటించారు. సాధారణ ఆటగాళ్లకు ఎంట్రీ ఫీజు : రూ. 5వేలు, గ్రాండ్ మాస్టర్లు, ఇంటర్నేషనల్ మాస్టర్లు, మహిళా %+వీ � ఔ×వీ%లకు %-% ఉచిత ఎంట్రీ ఏర్పాటు చేశారు. రిజిస్ట్రేషన్ చివరి తేదీ రూ. 5,000తో డిసెంబర్ 15 వరకు ఉండగా, ఆలస్య రుసుము రూ. 6,000తో %-% డిసెంబర్ 18 వరకు గడువు ఉ ంది. ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ కోసం ఆన్‌లైన్‌లో %ఱఱఱ.వఖ్ఱ-స్త్రశ్రీఖఎష్ట్రవంయిఖఱునవవఎ.ఎశీఎ% లో చేసుకోవచ్చని, నిర్వాహకులు తెలిపారు. ఇప్పటికే పలువురు ప్రముఖ గ్రాండ్ మాస్టర్లు నమోదు చేసుకున్నారని, ఇందులో ట్విల్ కోవు సెరిజ్ (నెదర్లాండ్స్), సావ్‌చెంకో బోరిస్ (రష్యా), పెట్రోవ్ మారియన్ (బల్గేరియా), రాయ్ చౌదరి సప్తర్షి (ఇండియా) తదితరులు ఉన్నారని అన్నారు. టోర్నమెంట్ డైరెక్టర్ గిరీష్ రెడ్డి మాట్లాడుతూ %-% "2020లో ఏకాగ్రా చెస్ అకాడమీ ప్రారంభించినప్పటి నుంచి వేలాది మంది విద్యార్థులకు శిక్షణ ఇచ్చాం. 2022లో నిర్వహించిన మా ఫిడే రేటెడ్ టోర్నమెంట్‌లో 1,300కు పైగా ఆటగాళ్లు పాల్గొన్నారు. ఈసారి మరింత ఘనంగా నిర్వహిస్తున్నాం" ఈ టోర్నమెంట్‌లో బాగా రాణించిన విద్యార్థులను ఏకాగ్రా చెస్ స్కాలర్‌షిప్ కార్యక్రమంలో ఎంపిక చేస్తాం అని తెలిపారు. ఆర్గనైజయింగ్ కార్యదర్శి సౌమ్య జానూ మాట్లాడుతూ చెస్ ఆడటం ద్వారా ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం, జ్ఞాపకశక్తి బాగా పెరుగుతాయి అని పేర్కొన్నారు. ఈ టోర్నమెంట్‌కు ఇప్పటికే దేశవ్యాప్తంగా ఆసక్తి పెరిగిపోయిందని, తెలంగాణ చెస్ ఆటగాళ్లకు ఇది అరుదైన అవకాశమని వర్ధమాన నటుడు, మోడల్ సోహెల్ హమీద్ తెలిపారు.

# అక్రమంగా నిర్మిస్తున్న వైన్ షాప్‌ను వెంటనే తొలగించాలి.



శేరిలింగంపల్లి, డిసెంబర్ 03 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - శేరిలింగంపల్లిలోని కొండాపూర్ రాజరాజేశ్వరి నగర్‌లో అక్రమంగా నిర్మిస్తున్న వైన్ షాప్‌ను వెంటనే తొలగించాలని కోరుతూ కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు జోనల్ కమిషనర్ హేమంత్ బొర దెకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ తమ కాలనీలో ఉన్న ఖాళీ స్థలంలో బగ్గ వైన్స్ వారు అక్రమంగా వైన్ షాప్‌ను నిర్మిస్తున్నారని అన్నారు. భవన నిర్మాణ ప్రమాణాలు, నియంత్రణ, కనీస జాగ్రత్తలు లేకుండా అక్రమంగా వైన్ షాప్ కోసం నిర్మాణం చేపట్టారని అన్నారు. జనావాసాల మధ్యలో వైన్ షాప్ ఏర్పాటు చేయడం నిబంధనల ప్రకారం విరుద్ధమని అన్నారు. వారికి వైన్ షాప్ ఏర్పాటుకు ఎలాంటి అనుమతులు ఉన్నాయో ముందుగా తనిఖీ చేయాలని, వెంటనే నిర్మాణాన్ని నిలిపివేయడంతోపాటు ఇప్పటికే పూర్తి చేసిన నిర్మాణాన్ని తొలగించాలని కోరారు.

# యువత అభివృద్ధికి మహిళాసాధికారతకు అండగా ఎఐపిసి



సోమాజిగూడ, డిసెంబర్ 3(నిజం చెప్తాం):రైతులు, యువత అభివృద్ధికి మహిళాసాధికారతకు అండగా ఆల్ ఇండియా ప్రొఫెసనల్స్ కాంగ్రెస్ (ఎఐపిసి) పనిచేస్తున్నదని ఎఐపిసి రాష్ట్ర అధ్యక్షులు ఆదిత్య రెడ్డి అన్నారు. ఈ మేరకు బుధవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆలిండియా ప్రొఫెసనల్స్ కాంగ్రెస్ మెంబర్షిప్ డ్రైవ్ కు సంబంధించిన బ్రోచర్ ను వివిధ సంస్థల నిపుణులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆదిత్య రెడ్డి మాట్లాడుతూ... వ్యాపారావకాశాలపై ఆసక్తి ఉన్నవారికి తాము మంచి ప్లాట్ ఫామ్ అందిస్తామన్నారు. అగ్రికల్చర్, ఐటి, స్పోర్ట్స్, పరిశోధన, హెల్త్ , ఆర్కిటెక్ట్, ఫోటోగ్రఫీ, చార్టర్డ్ అకౌంట్ వంటి రంగాలపై అవగాహన కల్పించి వారి అభివృద్ధికి సహకరిస్తామన్నారు. ప్రజల అభివృద్ధికి చేసే ప్రభుత్వ కార్యక్రమాలపై భాగస్వామ్యవుతామన్నారు ఆసక్తి ఉన్న యువత ఆలిండియా ప్రొఫెషనల్స్ కాంగ్రెస్ లో ప్రవేశం పొందేందుకు %ష్ట్రస్త్రవ : //ఀఎఆ.జూతీశీట-ఎశీఅస్త్రతీవం.ఱఅ/ఎశీఱఅ%లో తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. సమావేశంలో పలు రంగాల నిపుణులు భరత్ రెడ్డి, సంతోష్, సందీప్, సిఎం సుబ్బారావు, కవితారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# శ్రీకాంతాచారి ఆశయాలను కొనసాగిద్దాం

**-రవీందర్ యాదవ్**
**- రాష్ట్ర చరిత్రలో శ్రీకాంతా చారి త్యాగం చిరకాలం.**
**-వర్ధంతి సందర్భంగా శేరిలింగంపల్లిలోని కార్యాలయంలో రవీందర్ యాదవ్ నివాళు లు.**





శేరిలింగంపల్లి,డిసెంబర్ 03 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అమరవీరుల ఆశయాలను కొనసాగించాలని, వారి ఆశయాలకు అనుగుణంగా పని చేయాలనీ శేరిలింగంపల్లి యువ నేత, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్ తెలిపారు. తెలంగాణ ఉద్యమాన్ని మలుపుతిప్పిన కీలక ఘట్టాల్లో కాసోజు శ్రీకాంతాచారి ఆత్మార్పణం ఒకటి అని కొనియాడారు. తెలంగాణ అమరవీరుడు కాసోజు శ్రీకాంతాచారి వర్ధంతి సందర్భంగా శేరిలింగంపల్లిలోని ఆయన కార్యాలయంలో ఘనంగా నివాళులు అర్పించారు. తెలంగాణ ప్రజల చిరకాల స్వప్నాన్ని సాకారం చేయడానికి.. తన శరీరాన్ని ఒక సమిధలా చేసి ఆత్మార్పణం చేసిన కాసోజు శ్రీకాంతాచారి త్యాగం తెలంగాణ రాష్ట్ర చరిత్రలో చిరకాలం నిలిచిపోతుందని ఈ సందర్భంగా రవీందర్ యాదవ్ వెల్లడించారు. తెలంగాణ ఉద్యమంకు ఊపిరి పోసి తన ఊపిరిని తీసుకున్న గొప్ప వ్యక్తి శ్రీకాంతా చారి అని చెప్పారు. తెలంగాణలో నాడు సీఎంగా కెసిఆర్ అమరవీరుల త్యాగాన్ని గుర్తించి సెక్రటేరియేట్ ఎదురుగా అమరుల స్మృతి కేంద్రాన్ని నిర్మించారని గుర్తు చేసారు. తెలంగాణ కోసం నిరంతరం కష్టపడేది బీఆర్ఎస్ పార్టీ మాత్రమే అని రవీందర్ యాదవ్ తెలిపారు. రానున్న రోజుల్లో బీఆర్ఎస్ అధికారంలోకి రాబోతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రవీందర్ యాదవ్ తో పాటు బి ఆర్ ఎస్ శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు గంగారాం సంగారెడ్డి ముద్దంగుల మల్లేష్ యూవజన నాయకులు గణేష్ రెడ్డి సామజికవేత్తలు నరాల మహేష్ రెడ్డి వేంకటేశ్వర్ రావు మరియు స్థానిక నేతలు పాల్గొన్నారు.

# అఖిల భారత యాదవ్ మహాసభ సెక్రటరీ మహేందర్ యాదవ్ నివాసం లో అల్పాహారవిందు..

**-పాల్గొన్న జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్..**
**-సన్మానించిన బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్, బోయిన్ పల్లి కార్పొరేటర్ నరసింహ యాదవ్.**



శేరిలింగంపల్లి, డిసెంబర్ 03 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - అఖిల భారత యాదవ్ మహాసభ నేషనల్ సెక్రటరీ మహేందర్ యాదవ్ ఆహ్వానం మేరకు ఆయన నివాసంలో అల్పాహారం కార్యక్రమంలో పాల్గొన్న జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్. అల్పాహార విందు కార్యక్రమానికి వచ్చిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ను బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్, బోయిన్ పల్లి కార్పొరేటర్ నరసింహ యాదవ్ లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువ లతో సత్కరించారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీల సమస్యలు పరిష్కారానికి నోచుకొనేలా అసెంబ్లీలో చర్చించాలని కోరారు. యాదవ్, బీసీ యువత ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ను ఆదర్శంగా తీసుకుని రాజకీయాల్లోకి రావాలని కోరారు. అనంతరం కరీంనగర్ జిల్లా యాదవ్, బీసీ సంఘాల నాయకులు పాల్గొని నవీన్ యాదవ్ కు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ్ మహా సభ రాష్ట్ర కార్యదర్శి దొంతి బోయిన శ్రీనివాస్ యాదవ్, బీసీ నాయకులు అందెల కుమార్ యాదవ్, యాదవ్, బీసీ సంఘాల నాయకులు, మహేందర్ యాదవ గేటెడ్ కమ్యూనిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# లంగర్ హౌస్‌లో సీఎం దిష్టిబొమ్మ దగ్ధం



గండిపేట్, డిసెంబర్ 3 (నిజం చెపుతాం): రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, దేవి దేవతలపై అనుచిత వాక్యాలు చేయటంతో తీవ్రంగా కండిస్తూ లంగర్ హూస్ లో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో బుధవారం మధ్యాహ్నం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా బిజెపి హైదరాబాద్ పార్లమెంటు కన్వీనర్ ఇంద్రసేనారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు పూర్ణచందర్రావు, లంగర్ హౌస్ డివిజన్ అధ్యక్షులు శ్రీకాంత్ లు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి హిందూ దేవుళ్ళ పై చేసిన వ్యాఖ్యలు, మిగతా మతాల దేవుళ్ళపై చేసే దమ్ముందా అని వారు ప్రశ్నించారు. ఇటీవల జరిగిన జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అంటే ముస్లిం పార్టీ, ముస్లింలు అంటే కాంగ్రెస్ పార్టీ అని వాక్యాన్నిచారని గుర్తు చేశారు. ఇప్పుడు హిందూ దేవుళ్ళ పై వ్యాఖ్యలు చేసి సీఎం రేవంత్ రెడ్డి నిజస్వరూపం బయట పెట్టుకున్నారని వారన్నారు. కార్వాన్ నియోజకవర్గం కన్వీనర్ ఆకుల గోవర్ధన్ రావు, పార్టీ సీనియర్ నాయకులు ఉదయ్ కుమార్, నాగేంద్ర ప్రకాష్ లు మాట్లాడుతూ రాజకీయ స్వలాభం కోసం ఒకరిని కించపరిచేలా రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి వారి గొయ్యి వారు తవ్వుకుంటున్నారని, ఇకనైనా సీఎం రేవంత్ రెడ్డి శైలిని మార్చుకోకుంటే తగిన బుద్ధి ప్రజలే చెప్తారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా మోర్చా అధ్యక్షురాలు సరళ, గీత, సంతు జ్ఞానేశ్వర్, నితీష్ రెడ్డి, రాజు, మనోజ్, నితిన్, గంగాధర్, రాహుల్, శ్రీనివాస్, ఈశ్వర్ ప్రసాద్ లు సీఎం దిష్టిబొమ్మ దగ్ధం లో పాల్గొన్నారు.

# కొత్త జ్యోతి పాండు గౌడ్ నామినేషన్ దాఖలు



మాడ్గుల డిసెంబర్ 03(నిజం చెపుతాం):మండల పరిధిలోని నర్సాయపల్లి గ్రామపంచాయతి కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థిగా కొత్త జ్యోతి పాండుగౌడ్ బుధవారం కొల్కులపల్లి రైతువేదికలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్ రెడ్డి సమక్షంలో తన నామినేషన్ ను ఎన్నికల అధికారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రతిపాదకుడు కదారి జంగయ్య యాదవ్, ఎన్నికల అధికారులు ఉన్నారు.



**మాడ్గుల, డిసెంబర్ 03(నిజం చెపుతాం):** మండల పరిధిలోని అన్నేబోయనపల్లి గ్రామానికి చెందిన,బిజెపి అభ్యర్థులు బలపరిచిన అభ్యర్థి నరోత్తమ రెడ్డి నామినేషన్ బ్రాహ్మణపల్లి రైతు వేదికలో ఎన్నికల అధికారులకు అందించారు.ఈ కార్యక్రమంలో పర్వత్ రెడ్డి, నాయన చారి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



**మాడ్గుల, డిసెంబర్ 03(నిజం చెపుతాం):** మండల పరిధిలోని నల్లచెరువు గ్రామానికి చెందిన, బిఆర్ఎస్ అభ్యర్థులు బలపరిచిన అభ్యర్థి కట్ట జయమ్మ యాదయ్య తాజా మాజీ సర్పంచ్ మాలతి కృష్ణారెడ్డితో కలిసి బుధవారం నామినేషన్ మాడ్గుల రైతు వేదికలో ఎన్నికల అధికారులకు అందించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



మాడ్గుల, డిసెంబర్ 03(నిజం చెపుతాం): మండల పరిధిలోని నల్లచెరువు గ్రామానికి చెందిన, కాంగ్రెస్ అభ్యర్థులు బలపరిచిన అభ్యర్థి కట్ట సహన నాయకులు వెంకట్ రెడ్డి వడ్డేపల్లి నవీన్ తో కలిసి బుధవారం నామినేషన్ మాడ్గుల రైతు వేదికలో ఎన్నికల అధికారులకు అందించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# దివ్యాంగులు తమ అన్ని హక్కులను పొందాలి

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**






డిసెంబర్ 3 నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతా దివ్యాంగులు తమకు ఉన్న హక్కులన్నింటినీ పొందాలని జిల్లా కలెక్టర్ అభిలాష అబ్రహం తెలిపారు బుధవారం సాయంత్రం పట్టణంలోని టీఎన్జీవో భవన్లో నిర్వహించిన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకల్లో కలెక్టర్ పాల్గొన్నారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో దివ్యాంగుల సంక్షేమ కొరకు పటిష్ట చర్యలు చేపట్టినట్లు తెలిపారు దివ్యాంగులకు ఉద్యోగాలు విద్యాసంస్థల్లో ప్రవేశాలలో రిజర్వేషన్లను ఉపయోగించుకోవాలని అన్నారు అన్ని రంగాలలో ఉన్నతి సాధించాలన్నారు జిల్లా కేంద్రంలోని దివ్యాంగులకు ప్రత్యేకంగా కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు రాయితీ రుణాలు పొంది వ్యాపారాలలో రాణించాలని వివరించారు జిల్లాలోని అన్ని కార్యాలయంలో దివ్యాంగులకు సౌకర్యవంతంగా ఉండేలా అన్ని వసతులు కల్పించామని అన్నారు దివ్యాంగులకు ప్రత్యేకంగా భవిత కేంద్రాలను ఏర్పాటు చేశామని వివరించారు జిల్లాలో ఇప్పటికే 10 భవిత కేంద్రాలను అత్యంత ఆధునికంగా ఇస్తున్నామని మునుముందు మరిన్ని భవిత కేంద్రాలను ఆధునికరించడంతోపాటు ఫిజియోతెరపిస్ట్ లను అందుబాటులోకి తీసుకు వస్తున్నామని వివరించారు అరులైన దివ్యాంగులకు యు డి ఐ డి కార్డులను అందిస్తున్నట్టు వివరించారు హక్కుల గురించి అవగాహన కలిగేలా న్యాయనిపుణులు ఎన్జీవోలతో కలిసి ప్రత్యేక వర్క్షాప్పు నిర్వహిస్తున్నామని చెప్పారు గ్యాంగులకు ఎటువంటి సమస్యలు ఉన్న పరిష్కరించేలా చర్యలు చేపడతామని తెలిపారు ఇవ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని దివ్యాంగులకు ఇటీవల నిర్వహించిన క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచిన దివ్యాంగులకు పథకాలు ప్రశంస పత్రాలు అందజేశారు పలువురు దివ్యాంగులు కలెక్టర్ కలెక్టర్ అధికారులను శాలువాతో సన్మానించి పూల మొక్కను అందజేశారు ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ డి ఎల్ ఎస్ కే సెంట్రల్ రాధిక ఆ డి ఆర్ డి ఓ విజయలక్ష్మి డిఇఓ భోజన్న బీవైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి దివ్యాంగుల ఇతర అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# అర్జీయూకేటీ బాసరలో తెలంగాణ రాష్ట్ర సమ్మేళనం





డిసెంబర్ 3 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం) ఆర్.జీ.యూ.కే.టి బాసరలో జరిగిన 4 స్పీక్ మైక్ తెలంగాణ రాష్ట్ర సమ్మేళనం తొలి రోజు ఉదయం 4:00 గంటలకు హఠయోగ ( జార్నా మోహన్) మరియు నాదయోగ (కుమార్ మార్దుర్, మంద సుధారాణి) సెషన్లతో ప్రారంభమై, పాల్గొన్న విద్యార్థుల్లో ఏకాగ్రత, మానసిక స్థిరత్వం, శారీరక సమతుల్యతను పెంపొందించాయి. అనంతరం ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు క్రింది వరుసలో ఇంటెన్సివ్ వర్క్షాప్‌లు నిర్వహించబడ్డాయి: చెరియల్ మాస్క్ మేకింగ్ ( డి. పద్మ), నిర్మల్ పెయింటింగ్ (ఏ.ఎస్. యాదగిరి), మధుబని ( అంబికా దేవి), చిత్తారా ( నాయక్), మినియేచర్ పెయింటింగ్ ( స్నేహ గంగాల్), పట్టచిత్ర ( పూర్ణచంద్ర మోహరాణా), పెరిని శివతాండవం (డా. పెరిని కుమార్), ఆంధ్రనాట్యం (గురు కళా కృష్ణ) మరియు కర్ణాటిక్%–%హిందుస్తానీ సంగీతం.మధ్యాహ్నం నిర్వహించిన యోగనిద్ర సెషన్ విద్యార్థులకు లోతైన విశ్రాంతిని అందించగా, అనంతరం డా.పెరిని కుమార్ శివతాండవ ప్రదర్శన రోజు సాంస్కృతిక వాతావరణాన్ని మరింత ఉజ్వలంగా మార్చింది. తెలంగాణ చరిత్రపై డా. మమిడి హరికృష్ణ అందించిన చర్చా సత్రం విద్యార్థుల్లో చారిత్రక వగాహన,సాంస్కృతిక చైతన్యాన్ని పెంపొందించింది.సాయంత్రం ప్రసిద్ధ సితార్ విద్వాంసుడు పండిట్ శుభేంద్ర రావు సైతం ప్రదర్శన, అనంతరం కుమార్ మార్దుర్ హిందుస్తానీ వోకల్ కచేరీ ప్రేక్షకులను సంగీతానందంలో ముంచెత్తాయి. రోజంతా సాగిన కార్యక్రమాలు రాత్రి న్యూట్రిషన్‌తో ముగిసి, పాల్గొన్న వారికి శారీరక%–%మానసిక సమతుల్యతను, తదుపరి సెషన్లకు అవసరమైన శక్తిని అందించాయి.

# మైక్రో అబ్జర్వర్లు తమ విధులను పకడ్బందీగా నిర్వహించాలి






మైక్రో అబ్జర్వర్లు తమ విధులను పకడ్బందీగా నిర్వడిసెంబర్ 3( నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం) గ్రామపంచాయతీ ఎన్నికల జిల్లా సాధారణ పరిశీలకులు ఆయేషామస్రత్ ఖానం.సూక్ష్మ పరిశీలకులు (మైక్రో అబ్జర్వర్లు) తమ ఎన్నికల విధులను పకడ్బందీగా నిర్వహించాలని గ్రామపంచాయతీ ఎన్నికల జిల్లా సాధారణ పరిశీలకులు ఆయేషా మస్రత్ ఖానం అన్నారు. బుధవారం మధ్యాహ్నం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో గ్రామపంచాయతీ ఎన్నిక విధుల్లో పాల్గొనబోయే సూక్ష్మపరిశీలకులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనరల్ అబ్జర్వర్ అయేషామస్రత్ ఖానం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా పరిశీలకులు మాట్లాడుతూ, మైక్రో అబ్జర్వర్లుగా విధులు నిర్వహించబోయే అధికారులకు ముందుగానే సమాచారం అందించామని అన్నారు ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులంతా పోస్టల్ బ్యాలెట్ ఓటువిధానాన్న వినియోగించుకొని తమ ఓటు హక్కునుతప్ప నిసరిగా వినియోగించుకోవాలని అన్నారు శిక్షకులు అందించిన సమాచారాన్ని తూచా తప్పకుండా పాటిస్తూ ఎన్నికల విధులను సమర్థవంతంగా నిర్వహించాలని వివరించారు.పంచాయితీ ఎన్నికల నిర్వహణలో మైక్రో అబ్జర్వర్ల పాత్ర కీలకం:జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.పంచాయతీ ఎన్నికల నిర్వహణలో మైక్రో అబ్జర్వర్ల పాత్ర కీలకమని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. సూక్ష్మ పరిశీలకులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ మాట్లాడారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో భాగంగా, ఎన్నికకు ముందు, ఎన్నిక సమయంలో, ఎన్నిక తర్వాత, ఓట్ల లెక్కింపు సమయంలో అనుసరించాల్సిన విధివిధానాలపై అవగాహన కల్పించారు. సమయానుసారం ఓటింగ్ నమోదు వివరాలను పైఅధికారులకు ఎప్పటికప్పుడు అందజేయాలని అన్నారు. మైక్రో అబ్జర్వర్లకు అందించిన కరదీపికలను అనుసరించాలని చెప్పారు. ఎటువంటి సందేహాలు ఉన్న పై అధికారులను సంప్రదించాలని సూచించారు. రెండో దశలో భాగంగా మరోసారి సూక్ష్మ పరిశీలకులకు శిక్షణ అందిస్తామని అన్నారు. ఎన్నికల నిర్వహణలో నిర్దేశించిన అన్ని రిజిస్టర్లను పకడ్బందీగా నమోదు చేయాలని తెలిపారు.పలువురు శిక్షకులు మైక్రో అబ్జర్వర్లకు తమ ఎన్నికల విధులపై అవగాహన కల్పించారు.ఈ సమావేశంలో డిపిఓ శ్రీనివాస్, డీఈవో భోజన్న, ఎల్డీఎం రామ్ గోపాల్, శిక్షకులు, మైక్రో అబ్జర్వర్లు, తదితరులు పాల్గొన్నారు.హించాలి

# ఘనంగా ప్రపంచ దివ్యాంగ దినోత్సవం

నేరడిగొండ డిసెంబర్ 03(నిజం న్యూస్, రిపోర్టర్,):ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండలంలో ప్రపంచ దివ్యంగ దినోత్సవాన్ని ఎంపీపీ ఎస్ నేరడిగొండ ఐఆర్ఎల్ నందు ఘనంగా నిర్వహించారు. దివ్యాంగులకు ఆటల పోటీలు నిర్వహించరు. నేరడిగొండ విద్యాధికారి భూమారెడ్డి మాట్లాడుతూ ఎస్ఎస్సి సర్వ శిక్ష అభియాన్ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో అందించే సేవల గురించి వివరించారు. అనంతరం పిజియో థెరపీ తెరపి వైద్యుడు వినోద్ కుమార్ మాట్లాడుతూ పిల్లలతో చేయించవలసిన వ్యాయామాల గురించి అవగాహన కల్పించారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన పిల్లలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం భులత సుధారాణి, మరియు ఎస్ పి ఎస్ జి టి జితేందర్, ఐఇఆర్పి సుకన్య, ఆయా సక్కుబాయి మరియు పిల్లల తల్లిదండ్రులు పెద్ద మొత్తంలో పాల్గొన్నారు



# డీజేఎఫ్(డబ్ల్యు)జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ కు వినతి పత్రం.

డిసెంబర్ 3( నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం) నిర్మల్ జిల్లాలో పనిచేస్తున్న డి జె ఎఫ్ (డబ్ల్యూ) జాతీయ అధ్యక్షులు మనసాని కృష్ణారెడ్డి మరియు రాష్ట్ర అధ్యక్షులు కోల శ్రీనివాస్ ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షుని ఆధ్వర్యంలో పాత్రికేయులకు అర్హులైన జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు వెంటనే ఇవ్వాలని, డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్(వర్కింగ్) డీజేఎఫ్ (డబ్ల్యూ) నిర్మల్ జిల్లా అధ్యక్షులు కాంబ్లే సూర్యకాంత్ డిమాండ్ చేశారు.

03 డిసెంబర్ 2025 డీజేఎఫ్ (డబ్ల్యూ) జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని అక్రిడేషన్ కార్డులు హెల్త్ కార్డులు ప్రైవేట్ పాఠశాల లో 100% రాయితీ కల్పించాలని కోరుతూ నిర్మల్ జిల్లా పాలన అధికారి కార్యాలయం జిల్లా ఆదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ కి యూనియన్ సభ్యులతో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భం లో అదనపు కలెక్టర్ జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది నిర్మల్ జిల్లా అధ్యక్షులు కాంబ్లే సూర్యకాంత్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా వివిధ పత్రికల్లో,చానలల్లో రిపోర్టర్లుగా ఉంటూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ పనిచేస్తున్నారు అందులో చాలామంది పేదరికంతో ఉన్న కుటుంబాలే ఎక్కువగా ఉన్నాయని,కనీసం సొంత ఇల్లు లేక కిరాయి ఇళ్లలో ఉంటూ ఆర్థిక ఇబ్బందులతో జర్నలిస్టులు సతమతమవుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.సొంత ఇల్లు లేని జర్నలిస్టులకు అద్దె చెల్లించడం భారంగా మారిందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే జర్నలిస్టుల సమస్యలు పరిష్కరిస్తామని, ఇండ్ల స్థలాలు అందిస్తామని హామీ ఇచ్చిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు.ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు జిల్లాలో అర్హులైన జర్నలిస్టులను గుర్తించి వెంటనే ఇండ్ల స్థలాలు కేటాయించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో ఉప అధ్యక్షులు ఏ, సతీష్, బి ,విజయ్ , ప్రధాన కార్యదర్శి మారాజు గంగాధర్ కార్యదర్శి వైజ్ నాత స్వామి తాడిచెట్ల మధుకర్ కోశాధికారి అరుగుల పోశెట్టి ప్రచార కార్యదర్శి పవర్ సూర్యకాంత్ సభ్యులు బట్టి రాజు మమ్మద్ ఇషాక్ అలీ జవాన్ యువరాజ్ రాజుల రఘు పాల్గొన్నారు





# తెలంగాణ ప్రభుత్వ సలహాదారు పొద్దుటూరు సుదర్శన్ రెడ్డి కి స్వాగతం పలికిన - ఆడే గజేందర్



నేరడిగొండ /ఆదిలాబాద్ డిసెంబర్ 03(నిజం న్యూస్, ప్రతినిధి):

అదిలాబాద్ జిల్లాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రేపటి పర్యటనకు సంబంధించి వివిధ మండలాల ముఖ్య నాయకులతో సమావేశం కావడానికి విచ్చేసిన తెలంగాణ ప్రభుత్వ సలహాదారు పొద్దుటూరు సుదర్శన్ రెడ్డి ని నేరడిగొండ పట్టణ కేంద్రంలో బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ స్వాగతం పలికారు. ఇందులో బోథ్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆడే వసంత్,యూత్ కాంగ్రెస్ చైర్మన్ ఎల్లేటి పోతారెడ్డి,రాజశేఖర్ రెడ్డి, అగ్గ రమేష్, కుప్టి అలీ, కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

# బీజేపీ లో చేరిన మంతుర్తి హానుమండ్లు



జన్నారం,డిసెంబర్ 03,(నిజం చెపుతాం న్యూస్) మండల కేంద్రంలోని ఇంధన పల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ,సింగిల్ విండో ఛైర్మెన్ కుమారుడు మంతూర్తి హనుమన్లు గ్రామ అధ్యక్షులు బుద్దె రాజ్ కుమార్,మెంగాని రాజమల్లు,కొండ మల్లేష్,వంగ సురేష్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో చుంచు వినయ్,వి.శ్రీకాంత్,కంటేం సాయి,కల రాజు,గడ్డం పవన్,మల్యాల తిరుపతి,కాల్వ శివ,అరవింద్,కృష్ణ,కార్యకలు తదితరులు పాల్గొన్నారు.

# భవిత కేంద్రం లో దివ్యాంగుల దినోత్సవం





తలమడుగు డిసెంబర్ 03( నిజం చెపుతాం ప్రతినిధి ) : ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని తలమడుగు మండలం భవిత కేంద్రంలో వికలాంగుల దినోత్సవ వేడుకలు నిర్వహించారు మండలం లో గల దివ్యాంగులకు ఆటలు మరియు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి గెలుపొందిన వారికీ బహుమతులు అందజేశారు ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు సమగ్ర శిక్ష నుండి అందుతున్నటువంటి సౌకర్యాలు సేవలను గురించి ప్రత్యేక ఉ పాధ్యాయులు సాగర్ మరియు గోపాల్ వివరించడం జరిగింది ఉచిత ఉపకరణాలు అవసరం అయినటువంటి పిల్లలకు వినికిడి యంత్రం ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి దివ్యాంగుల పిల్లలు వారి తల్లితండ్రులు ఉపాధ్యాయులు వెంకటేశ్వర్ వినోద్ రెడ్డి రాములు ఎంర్సీ స్టాఫ్ ప్రకాష్ విష్ణు భాగ్యలక్ష్మి మౌనిక తదితరులు పాల్గొన్నారు

# వికలాంగులను దైవ భావంతో చూడాలి



నేరడిగొండ/బోథ్ డిసెంబర్ 03(నిజం న్యూస్, రిపోర్టర్): ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండల కేంద్రంలోని బస్టాండ్ లో బుధవారం ప్రపంచ వికలాంగుల దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాసం లక్ష్మి వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు మాసం అనిల్ హాజరయ్యారు. వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధికార ప్రతినిధి షేక్ మహబూబ్,మండలఅధ్యక్షుడు మోతే రాజేశ్వర్లు బస్టాండ్లో వికలాంగుల హక్కుల పోరాట సమితి జెండాను ఆవిష్కరణ చేశారు.అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ వికలాంగులకు పింఛన్ పెంచాలని,బస్ పాస్ పూర్తిగా రాయితీ ఇవ్వాలని, వికలాంగులకు సబ్సిడీ లోన్లు మంజూరు చేయాలని అన్నారు.గత ప్రభుత్వం వికలాంగుల సమస్యలు పరిష్కరించలేదని,ఈకాంగ్రెస్ ప్రభుత్వం అయిన చిత్తశుద్ధితో సమస్యలు పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి షేక్ మహబూబ్, మండల అధ్యక్షుడు మోతే రాజేశ్వర్, కోశాధికారి దాసరి రమేష్, పూల బాపు. శంకర్ పలువురు వికలాంగుల హక్కుల పోరాట సమితి సభ్యులు వికలాంగులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించుకోవాలి

హుజూర్ నగర్ ,డిసెంబర్3,(నిజం చెపుతాం) మండల పరిధిలోని వేపలసింగారం గ్రామంలో బుధవారం పోలీస్ వారి ఆధ్వర్యంలోజరిగిన అవగాహన సదస్సుల్లో పాల్గొని మాట్లాడిన హుజూర్ నగర్ సబ్ ఇన్స్పెక్టర్ బండి.మోహన్ బాబు గారు గ్రామంలో ప్రశాంతవాతావరణంలో ఎన్నికలు నిర్వహించుకోవాలని ఒక్కసారి ఎలక్షన్ కేసులో ఇరుక్కుంటే జీవితాంతం చాలా ఇబ్బంది పడవలసి వస్తుందని ప్రతి ఎలక్షన్ కి బైండోవర్ చెయ్యవలసివస్తుందని ప్రతి అధికారి ఎలక్షన్ కమిషన్ ఆదేశానుసారం పని చెయ్యవలసి ఉంటుంది మరియు నామినేషన్ నుంచి రిజల్ట్స్ వరకు ఎలాంటి ర్యాలీలకు అనుమతి లేదు అని తెలపడం జరిగినది అందరూ జాగ్రత్తగా ఎలాంటి గొడవలకి తావులేకుండా ప్రశాంతంగా ఎలక్షన్స్ జరుపుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో విలేజ్ పోలీస్ ఆఫీసర్ నాగ రమేష్ నాయకులు చెక్కర.వీరారెడ్డి. ముడెం.గోపిరెడ్డి రెక్కల.ఆదిరెడ్డి.కుందూరు.ఆదిరెడ్డి గ్రామప్రజలుపాల్గొన్నారు